మట్టపల్లి సైదులుపై పోలీసుల దాడి హేయం

మఠంపల్లి:సూర్యాపేట జిల్లా మోతే మండలం విబులాపురం గ్రామంలో అర్హులైన వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని పేదల పక్షాన ఆందోళన చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టపల్లి సైదులుపై స్థానిక ఎస్సై దాడి చేయడం హేయ్యమై చర్య అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు భూక్యాపాండు అన్నారు. ఈ విశయమై ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మట్టపల్లి సైదులుపై జరిగిన దాడిని ప్రజాస్వామ్యవాదులు, ప్రజాతంత్ర వాదులు ఖండించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోగా అరకొరగా కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వాళ్ళ కార్యకర్తలకు, అనర్హులకు డబ్బులు తీసుకుని ఇవ్వడం అన్యాయమన్నారు. సంఘటనపై విచారణ జరిపి బాధ్యులైన ఎస్సైపై చర్య లు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఎస్.జగన్ మోహన్ రెడ్డి, పార్టీ మండల కార్యదర్శి మాలోత్ బాలునాయక్, మండల కమిటీ సభ్యులు పొడిచేటి రాము తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనపక్షం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

సోమవారం 29 మే 2023

ఉష్ణోగ్రతలు

	గరిష్ఠ	కనిష్ఠ
నల్లగొండ	42.7	24.8
సూర్యాపేట	44.8	36.1
యాదాద్రిభువనగిరి	43.8	24.8

పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేయాలి



- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-చిలుకూరు

పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఆచర్లగూడెం గ్రామంలో గత వారం రోజుల క్రితం సీపీఐ(ఎం) కార్యకర్త అనారోగ్య కారణాలతో చనిపోవడంతో సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. మైలార్శెట్టి లింగయ్య నిరంతరం వ్యవసాయ కార్మిక సంఘం నాయకునిగా ఈ ప్రాంతంలో కూలిరేటి కోసం ఉపాధి హామీ చట్టంలో జరుగుతున్న అవినీతికి వ్యతిరేకంగా పేద ప్రజలకు సరైన కూలి ఇవ్వాలని నమ్మిన సిద్ధాంతం కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఎర్రజెండాను గ్రామాలలో నిర్మించడం కోసం అనేక ఘటనలను ఎదుర్కొన్న వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జె.నరసింహారావు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాగాటి రాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారసాని వెంకటేశ్వర్లు, ఆచార్యుల గూడెం గ్రామ కార్యదర్శి గట్టు లింగయ్య, ఎగ్గడి లింగయ్య, మొలుగురి నాగరాజు, పిల్లి వీర మల్లయ్య, కృష్ణ, మై బెల్లీ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని రామ్‌నగర్‌లో ఆదివారం తెలుగుదేశం మండల అధ్యక్షులు ఎండి హన్ను బాయ్ ఆధ్వర్యంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం, అదేవిధంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాలలేసి నివాళులర్పించారు.పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు.కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అదేవిధంగా ఆ పార్టీ సీనియర్ నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడారు .ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు .ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల పర్వతాలుయాదవ్,యాట వెంకటేష్,సుంకరి జంగయ్యగౌడ్,చెరుకు అశోక్‌గౌడ్, శవగోని ఇస్తారుగౌడ్, తూర్పునూరు చంద్రయ్య, జంగయ్య,గంగాపురం దశరథ, ఎస్‌డీ.వహీద్, గోవిందాచారి, మారగోని అశోక్‌గౌడ్,శవగోని రమేష్,వెంకటేష్,కోటేశ్వర్, కృష్ణయ్య ప్రభాకర్ ,గణేష్ ,నజీర్, సాయి, రాజు పాల్గొన్నారు.

ఏం సాధించారని ఉత్సవాలు..?



- బడులను మూసివేసినందుకా..ధాన్యాన్ని కొనలేనందుకా?
- రైతులు, నిరుద్యోగుల వద్దకు వెళ్లి ఉత్సవాలను చేయండి
- డిసెంబర్ తర్వాత హరీశ్‌రావుతో మాట్లాడుతా
- ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఏం సాధించారని తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల నిర్వహిస్తుందో చెప్పాలని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో 6 వేల పాఠశాలలను మూసివేసి నందుకా, ఒక్క టిఆర్టి నోటిఫికేషన్ కూడా వెయ్యనందుకా.. పేపర్ల లీకేజీకి పాల్పడినందుకా లేదా ధాన్యాన్ని కొనలేక రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నందుకా.. ఎందుకు తెలంగాణ ఉత్సవాలను చేస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయన తన క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్న 21 రోజులలో నిరుద్యోగుల దగ్గరికి వెళ్లి ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారో.. ఎన్ని ఖాళీలు ఉన్నాయో చెప్పాలన్నారు. ఇంటర్ పేపర్లు సరిగ్గా దిద్దక గత సంవత్సరం 30 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని, వారి తల్లిదండ్రుల వద్దకు వెళ్లి ఉత్సవాలను జరపాలని డిమాండ్ చేశారు. ఆరుగాలం కష్టపడి రెండు నెలలుగా మండుటెండలో ధాన్యాన్ని కుప్పలుగా పోసిన కొనే దిక్కు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, కరీంనగర్ లో ధాన్యం కుప్పపై పడుకుంటే ట్రాక్టర్ ఎక్కి రైతు చనిపోయాడని ఆవేదన చెందారు. 30 లక్షల మంది నిరుద్యోగులు అనేక వ్యాయ ప్రయాసలతో గ్రూపు పరీక్షలకు సిద్ధమైతే పేపర్ లీకేజీలతో వారి భవిష్యత్తును గందరగోళంలో పడేశారని ఆరోపించారు. ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు 70 శాతం 2 వేల కోట్ల తో సాంక్షన్ చేపించినా.. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు 700 కోట్ల రూపాయలతో చేపడితే 9 ఏండ్ల కాలంలో 70 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయన్నారు. ఇన్ని సంవత్సరాల కాలంలో ఒక్క టిఆర్టి నోటిఫికేషన్ కూడా వేయలేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తూ కార్పొరేట్ పాఠశాలలను ప్రోత్సహిస్తుందని ఆరోపించారు. పక్క రాష్ట్రంలో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలను కొనసాగిస్తూ ఉంటే తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం దారుణమైన విషయం అన్నారు. 111 జీవో పై మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి పై ఎంత ఒత్తిడి తీసుకువచ్చిన ఎత్తి వేయలేదని పేర్కొన్నారు. పార్టీ బినామీ పేర్ల మీద బీఆర్ఎస్ నేతలు భూములను కొన్నారని దీంతో వారికి మూడు లక్షల కోట్ల లాభం వస్తుందన్నారు. ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రజలను మభ్యపెట్టేందుకే దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తుందని ఆరోపించారు. ఎన్ని ఎత్తులు వేసిన వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటమి తప్పదని రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని పేర్కొన్నారు. వచ్చే డిసెంబర్ నెల తర్వాత ఎన్నికల అనంతరం ఆర్థిక మంత్రి హరీశ్‌రావుతో మాట్లాడతానన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



108 ఉద్యోగులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని వినతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

108లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి ఆదివారం క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. గత 15 సంవత్సరాలుగా తాము 108 సంవత్సరాలు పనిచేస్తున్నామని, అతి తక్కువ వేతనాలతో ఇబ్బందులను ఎమర్జెన్సీ సేవలందిస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. తమకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇండ్ల స్థలాలను కేటాయించే విషయం పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 108 సంస్థ ఉద్యోగులు నరహరి రవికుమార్, మధుసూదన్‌రావు, ముత్తయ్య, శ్రీనివాస్, ప్రియాంక, బిక్షం, సుధాకర్, కే.శ్రీనివాస్, ఎండీ. రషీద్, బీ.నాగరాజు, కృష్ణ, వీరబాబు, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

రోళ్ళు పగిలే ఎండలు

- హుజూర్‌నగర్‌లో 46 డిగ్రీలు దాటిన వేడి
- బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్న జనం

నవతెలంగాణ-మఠంపల్లి

పుట్టి బుద్ధిరెగినాక ఇంత ఎండలు ఎప్పుడూ చూడలేదని, రోహిణి కార్తె వచ్చిందంటే ఎండలు దండిగానే ఉండేవని, కానీ కార్తె మొదలైన రెండు రోజులకే రోళ్ళు పగిలేలా ఎండలు మండిపోతున్నాయి.ఇప్పటికే 46 డిగ్రీలు దాటిందని, రుతుపవనాలు ఆలస్యమైతే పరిస్థితి ఏంటని ప్రజలు వాపోతున్నారు. ఉదయం 7 గంటల దాటితే ఇంట్లో నుంచి బయటకు వెళ్లాలంటే హడలిపోతున్నారు. ఎండలకు, ఉబ్బకు తట్టుకోలేక వృద్ధులు సతమతమవుతున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ చివరి వారం నుండే ఎండలు మండిపోతున్నాయి. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరిగిపోతుండటంతో వేడిమితో బయటికి వెళ్లాలంటే భయపడి పోతున్నారు. రాత్రి, పగలు భూమి చల్లబడిన పరిస్థితి లేదంటున్నారు. ఎన్ని నీళు తాగిన గొంతు ఎండిపోతూనే ఉందంటున్నారు. వ్యవసాయ పొలాలకు ఎరువులు తొలుకునే పరిస్థితి లేదని రైతులు అంటున్నారు. ఉపాధి పని చేసే కూలీలు పనిచేసే చోట సరియైన సౌకర్యాలు లేక ఎండకుతట్టుకోలేక ఒక్కొక్క చోట పది గంటలలోపే పనిక ముగించుకొని ఇంటి దారి పడుతున్నారు. కృష్ణపట్టే ప్రాంతంలో ఎండలు 47 డిగ్రీలు దాటి ఉంటాయని పలువురు అంటున్నారు. ఎండకు తట్టుకోలేక సామాన్యులు సైతం కూలర్లు విపరీతంగా కొనుగోలు చేస్తున్నారు. ఎప్పుడు చల్లబడుతుందో అని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

త్రిబుల్‌ఆర్ సెంటర్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పురపాలక సంఘంలో ఏర్పాటు చేసిన త్రిబుల్ ఆర్ సెంటర్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పురపాలక సంఘం కమిషనర్ చక్రపాణి కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రెడ్యూస్, రివ్యూస్, రీసైకిల్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 12 వార్డులకు గాను నిరుపయోగంగా ఉన్న ప్లాస్టిక్ పాత సామాన్లను, పాత బట్టలు ఉపయోగకరమైనవి, ప్లాస్టిక్ సీసాలు, ఇతర వస్తువులను సేకరించేందుకు గాను ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణంలో రెండు రెండు వార్డులు, మూడు వార్డులు కలుపుతూ ఐదు సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ సెంటర్ల ద్వారా ఇంట్లో పాత వస్తువులు, పనికిరాని వస్తువులు,నిరుపయోగంగా ఉన్నవి, పనికిరానివి, పక్కన పడేసినవి, ఇంట్లో ఉన్నవి,స్వచ్ఛందంగా తీసుకువచ్చి స్థానిక ప్రజలు అందజేయాలని కోరారు.డొనేట్ చేసిన వస్తువులు ఉపయోగకరమైనవైతే సోషల్ ఆర్గనైజేషన్,ఎన్జీవోస్, స్వచ్ఛంద సంస్థల ద్వారా నిరుపేదలకు అందజేయడం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్ సామాన్లను రీసైకిల్ చేయబడుతుందన్నారు. పాత బట్టలు పాత పుస్తకాలు పిల్లలు ఆడుకునే వస్తువులను, విరిగిపోయినవి ప్లాస్టిక్ వస్తువులు పాత చెప్పులు అనాథాశ్రమాలకు అనాధ పిల్లలకు రివ్యూ చేయబడతాయని తెలియజేశారు.జూన్ 5వ తేదీ వరకు త్రిబుల్ ఆర్ ప్రోగ్రాం నిర్వహించబడుతుందని ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



అఖిలపక్ష నాయకులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలి

నూతనకల్: తుంగతుర్తి శాసనసభ సభ్యులు గాదరి కిషోర్ కుమార్ అఖిలపక్ష నాయకులను మాదిగలను అసభ్యంగా దూషించడం పట్ల బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ జిల్లా నాయకురాలు మహేశ్వరం చంద్రకళ డిమాండ్ చేశారు.ఆదివారం మండలకేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆమె మాట్లాడారు.ఒక దళిత బిడ్డ అయి ఉన్న శాసనసభ సభ్యులు అసభ్యకరంగా మాట్లాడడం ప్రజాస్వామికమని ఆరోపించారు. అంతకుముందు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డిని ముందస్తుగా అరెస్టు చేశారు.ఇతర అఖిల అఖిల పక్ష నాయకులను కూడా అక్రమంగా ముందస్తు అరెస్టు చేయడాన్ని ఖండించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖఅధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య,నాయకులు బండపల్లి సాగర్, కేశవాచారి, జటంగి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

శాసనమండలి చైర్మెన్ గుత్తాను కలిసిన కలెక్టర్, ఎస్పీ



- దశాబ్ది ఉత్సవాలపై చర్చ

నవతెలంగాణ-నల్లగొండ

తెలంగాణ శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, ఎస్పీ అపూర్వరావు ఆదివారం నల్లగొండలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ జెండాను ఆవిష్కరించాలని గుత్తా సుఖేందర్‌రెడ్డిని జిల్లా కలెక్టర్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా దశాబ్ది ఉత్సవాలను ఎలా నిర్వహించాలి అనే విషయంపై కాసేపు చర్చించారు. దశాబ్ది ఉత్సవాలను ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జిల్లాలో ఘనంగా నిర్వహించాలని, ఉత్సవాలను విజయవంతం చేయడానికి అన్ని శాఖలు, అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సుఖేందర్‌రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యి పదవ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా తెలంగాణ సర్కారు దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తోందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన దక్షతతో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ ప్రాంతం ప్రత్యేక రాష్ట్రంగా అవతరించిన తరువాత అద్భుతంగా అభివృద్ధి చెందిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు భారతదేశానికి ఆదర్శంగా నిలిచాయని గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఓ బాల శౌరి, డీపీఆర్ఓ శ్రీనివాస్, డీఈఓ భిక్షపతి, కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి మోతీ లాల్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌పై విమర్శలు మానుకోవాలి

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

నవతెలంగాణ-ఆలేరుటౌన్



సీఎం కేసీఆర్‌పై బీజేపీ నాయకులు కేంద్రం మంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు మానుకోవాలనిరాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యురాలు, గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు.శాసనసభ్యులువిప్ గువ్వల బాలరాజుతో కలిసి ఆమె మాట్లాడారు.బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న బీజేపీ నేతలకు నీటిఆయోగ్ సమావేశానికి 10 మంది సీఎం లు హాజరు కాలేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలుసుకోవాలన్నారు.నీటిఅయోగ్ రాలేదని విమర్శిస్తున్న కిషన్‌రెడ్డి కి,మేము అక్కడికి వచ్చి మీతో నేర్చుకునేది ఏమి లేదని విమర్శిం చారు.ప్రజల అవసరాలు తీర్చడమే రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అన్నారు.సీఎం కెసిఆర్ గురించి మాట్లాడేటపుడు ఆలోచించి బీజేపీ నేతలు మాట్లాడాలని హితవు పలికారు.బీజేపీ నేతలకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అవగాహన లేదని ఆ పార్టీ ఎంపీ లు తెలంగాణ సోయి పెంచుకోవాలని సూచించారు.బీజేపీ ఎంపీలు తెలంగాణకు ప్రత్యేకంగా ఏమి తెచ్చారో శ్వేతపత్రం విడుదల చేస్తారా అని ప్రశ్నించారు.కేంద్రం ఎన్ని ఉద్యోగాలు భర్తీ చెసిందో బీజేపీ నేతలు చెప్పగలరా ప్రశ్నించారు.బీజేపీ పాలనలో ధరలు,మతోన్మాదం బాగా పెరిగాయన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

మండల పరిధిలోని వేపలసింగారం గ్రామంలో ఆర్‌సీఎం పాఠశాలలో 2000-2001 10వ తరగతి చదివిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్ని తమ చిన్ననటి జ్ఞాపకాలు నెమరవేసుకున్నారు. తమకు విద్యాబోదన చేసిన గురువులను శాలువా, గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వివిధ సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో చంద్రం చిన్నపరెడ్డి,, స్లీవారెడ్డి, విద్యార్థులు, పెద్దారపు లెనిన్ శేఖర్‌రెడ్డి, శేఖర్‌రావ్, రాజ్యలక్ష్మి, కాశమ్మ, అనురాధ, కరుణమేరి పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

నందమూరి తారకరామారావు శతజయంతి సందర్భంగా కళా రంగంలో భారతరత్న అత్యున్నత పురస్కారం ఎన్టీఆర్కు కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని సామాజికవేత్త, విశ్రాంత జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు, ఎన్టీఆర్ అభిమాన సంఘం సలహాదారు 1982 గుండా రమేష్ శనివారం ఒక ప్రకటనలో కోరారు.గతంలో సినీ రంగానికి చెందిన తమిళనాడు ముఖ్యమంత్రి దివంగత ఎం.జి.రామచంద్రన్ కు సాంస్కృతిక రంగంలో గాయని లతా మంగేష్కర్ కు క్రీడారంగంలో సచిన్ టెండూల్కర్ కు సంగీత విభాగంలో రవిశంకర్, బిస్మిల్లా ఖాన్ తదితర మహనీయులకు భారతరత్న బిరుదునిచ్చి గౌరవించారని అలాగే సినీ రాజకీయ రంగాల ద్వారా ప్రజలకు సేవలు అందించిన తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీఆర్ కు భారతరత్న ప్రకటించి గౌరవించాలని కోరారు.నాలుగు దశాబ్దాలుగా వెండితెరపై అద్భుతమైన పాత్రల ద్వారా దేశభక్తి సంప్రదాయాలను భరతజాతికి తెలియజేశారని కావున ఆయన శతజయంతి సందర్భంగా భారతరత్న బిరుదును ఇవ్వడం సముచితంగా ఉంటుందని రమేష్ పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు శూన్యం



- పెరిగిన రోడ్డు ప్రమాదాలు
- మృత్యువాత పడుతున్న ప్రయాణికులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

జాతీయ రహదారులపై రోజురోజుకు వాహనాల సంఖ్య పెరగడంతోపాటు, జాతీయ రహదారుల విస్తరణ జరుగుతున్నప్పటికీ ప్రమాదాల నివారణకు మాత్రం చర్యలు శూన్యంగా మారింది.ఆలేరు బైపాస్ హైదరాబాద్, వరంగల్ జాతీయ రహదారిపై ఎప్పుడు, ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి వాహనదారులది, స్థానిక ప్రజలది . జాతీయ రహదారిపై ప్రయాణించాలంటేనే వాహనదారులు జంకుతున్నారు.హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారి ఆలేర్ బైపాస్ వద్ద ఎల్అండ్‌టీ సంస్థ, రోడ్డు విస్తరణ నిర్మాణపనులు చేపట్టినప్పటికీ, పట్టణం ప్రారంభం నుండి , ఆలేరు పట్టణ శివారు చివరి వరకు, ప్రమాద సూచిక బోర్డులు మాత్రం ఏర్పాటు చేయలేదు.పట్టణ ప్రవేశం ద్వారా యూటర్న్‌ల వద్ద ప్రమాదబోర్డు సూచికలు ఏర్పాటు చేయకపోవడంతో ఆలేరు బైపాస్ హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారి అనేక రోడ్డు ప్రమాదలు జరుగుతున్నాయి.వరంగల్ మీదుగా వివిధ ప్రాంతాల నుండి హైదరాబాదు వెళ్లేవారు, హైదరాబాదు నుండి వరంగల్ వైపు వెళ్లేవారు, పట్టణంలోని వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. జనగామ నుండి ఆలేరు పట్టణంలోకి ప్రవేశించే యూటర్న్ వద్ద వాహనాల వేగాన్ని నియంత్రించడానికి తగిన సూచిక బోర్డు లేకపోవడంతో అనేకమంది మృత్యువాతపడ్డారు.జాతీయ రహదారుల విస్తరణ అధికారులకు మాత్రం ఎన్ని ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ చీమకుట్టినట్టుగా లేదని ప్రజలు వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.2023 జనవరి సంవత్సరం ప్రారంభం నుండి మే నెల వరకు పదుల సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పటికీ, జాతీయ రహదారుల రోడ్డు విస్తరణ అధికారులు , వాహనాల వేగం నియంత్రించి , ప్రమాదాలకు జరగకుండా తీసుకుంటున్న చర్యలు శూన్యం.కార్లు, ఆటోలు బస్సులు ద్విచక్ర వాహనాలలో ప్రయాణించేవారు. రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. కొందరు మృత్యువాత పడగా, మరికొందరు అంగవైకల్యం చెందుతున్నారు.జాతీయ రహదారుల రోడ్డు విస్తరణ అధికారులు వెంటనే రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం తక్షణచర్యలు తీసుకోవాలని వాహనదారులు, పట్టణ ప్రజలు కోరుతున్నారు.



ప్రారంభమైన శ్రీ కనకదుర్గాదేవి 8వ వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

శ్రీ కనకదుర్గాదేవి 8 వార్షికోత్సవం పురస్కరించుకొని మండలకేంద్రంలో ఆదివారం ఆలయ ప్రాంగణంలో పట్టణ పుర ప్రముఖులు, ఆలయ ప్రధానఅర్చకులు ఆలేటి రంగన్న పంతులు,ఆలయ కమిటీ చైర్మెన్ కొలుపుల హరినాథ్ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు గణపతి పూజ తో ఉత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. పుణ్యావచనం, రిత్విక వరణం, అమ్మవారిక అభిషేకాలు, కలశస్థాపన, అర్చన, తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు అర్చన, తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. 28వ తేదీ సోమవారం ఉదయం 7 గంటలకు నిత్యపూజ, పారాయణం, అమ్మవారిహోమం, సాయంత్రం నాలుగు 35 నిమిషాలకు శ్రీ మల్లికార్జునస్వామి, శ్రీ కనకదుర్గాదేవి, మల్లీశ్వర స్వామి కల్యాణమహోత్సవం, నిత్యపూజ, తీర్థ ప్రసాదవితరణ, మంగళవారం ఉదయం నిత్య పూజ, తీర్థ ప్రసాద వితరణ, ఉదయం 8 గంటల నుండి అమ్మవారికి బోనాలు సమర్పించుట, 31వ తేదీ బుధవారం రోజు బంధుమిత్రులతో వనభోజనాలు, చెట్ల కిందికి వెళ్తుంది.ఈ కార్యక్రమంలో ఆలయకమిటీసభ్యులు, పురప్రముఖుల ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు పండుగనిర్వహించనున్నారు.

మట్టిపల్లి సైదులుపై పోలీసుల దాడి అమానుషం

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి షేక్ యాకూబ్



గరిడేపల్లి:మోతే మండలం విభాలపురం గ్రామంలో డబల్ బెడ్రూం ఇండ్లలో లబ్ధిదారుల ఎంపికలో జరిగిన అవకతవకలను అరికట్టాలని అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించాలని ఆందోళన చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులుపై పోలీసులు మూకమ్మడిగా దాడి చేయడం అమానుషమని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డబల్ బెడ్రూం ఇండ్ల ఎంపికలో రాజకీయ జోక్యం ఉండకూడదని సామరస్యంగా ఆందోళన చేస్తున్న సీపీఐ(ఎం) నాయకులపై బీఆర్ఎస్ నాయకుల ప్రోత్సాహంతోనే పోలీసులు దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులపై పెట్టిన అక్రమ కేసును ఎత్తు వేయాలని అర్హులైన పేదల లిస్టు ఫైనల్ చేసి వారికి ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు హుస్సేన్, సైదయ్య, బొల్లెపల్లి శ్రీనివాస్, రాజేష్, నారాయణ, పెంటయ్య, నాగరాజు, వెంకటేశ్వర్లు, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
సోమవారం 29 మే 2023



టెండర్లకు ఆహ్వానం

నల్లగొండ కలెక్టరేట్ : నల్లగొండ జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కలశాలలో విద్యా సంవత్సరం 2023-2024కు సంబంధించి స్విపింగ్, శానిటేషన్ కోసం ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండి టెండర్లు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ షేక్ సుల్తానా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29 ఉదయం 11 గంటల నుండి ఈనెల 31వ తేదీ సాయంత్రం వరకు టెండరు పత్రులను సాంఘిక సంక్షేమ గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో టెండరు ఫారాలు అందజేస్తారని పేర్కొన్నారు. రూ.1000 డిడిని ప్రిన్సిపాల్ టీఎస్ డబ్ల్యూ ఆర్‌డీసీడబ్ల్యూ నల్లగొండ పేరుతో ఎస్బిఐ బ్యాంక్‌లో డిడి తీసుకోవాలని తెలిపారు. జూన్ 1వ తేదీన మధ్యాహ్నం 2 గంటలలోపు టెండరు బాక్స్‌లో టెండర్లను దాఖలు చేయాలని, అదే రోజు సాయంత్రం 4 గంటలకు టెండరు ఫారాలను టెండరు దారుల సమక్షంలో ఓపెన్ చేస్తారని పేర్కొన్నారు. సంబంధించిన నిబంధనలు, నియమాలు దరఖాస్తు ఫారంలో ఉంటాయని తెలిపారు.

తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి అని, ఆయన సేవలు మరువలేనివని రచయిత కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో ప్రతాపరెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గోల్కొండ పత్రికను స్థాపించి సాహిత్య ఉద్యమం ద్వారా ప్రజలను చైతన్యం చేసి, ఉర్దూ అధికారిక భాషగా ఉన్న సమయంలో తెలుగు భాష పరిరక్షణ కోసం కృషి చేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ ఎం.నిర్మలాదేవి, రికార్డ్ అసిస్టెంట్ బీ. శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నీలగిరి.. నిప్పుల కొలిమి

- 46 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు
- డేంజర్ జోన్ లోకి పలు ప్రాంతాలు
- నిర్మానుష్యంగా ప్రధాన కూడళ్ళు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ప్రచండ బానుడి ప్రతాపం రోజురోజుకు ఉధృతం అవుతుంది. అత్యధిక ఉష్ణోగ్రతల నమోదు అవుతూ నీలగిరి నిప్పుల కొలిమిగా మారింది. 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు దాటి నమోదవుతున్న ఎండలకు జనాలు తాళలేకపోతున్నారు. నోరులేని మూగా జీవాలు అల్లాడుతున్నాయి. నల్లగొండ జిల్లాలోని పలు మండలాలలో ఆదివారం అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయి ప్రమాద హెచ్చరికను సూచిస్తుంది. జిల్లాలోని నిడమనూరులో అత్యధికంగా గరిష్ఠ ఉష్ణోగ్రత 46.1 కనిష్ఠ ఉష్ణోగ్రత 34.1 గా నమోదయింది. అదేవిధంగా దామచర్లలో 45.6 - 37.7, కేతపల్లి లో 45.3 - 34.6 గా నమోదు కాగా నల్లగొండ జిల్లా కేంద్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రత 42.7, కనిష్ఠ ఉష్ణోగ్రత 24.8 కా నమోదయింది. జిల్లా కేంద్రంలో ఎప్పుడు రద్దీగా ఉండే గడియారం సెంటర్, ప్రకాశం బజార్, ఎస్‌పీటీ మార్కెట్, హైదరాబాద్ రోడ్డు, బస్టాండ్ ప్రాంతాలు అత్యధిక



ఉష్ణోగ్రతలతో నిర్మానుషంగా దర్శనమిస్తున్నాయి. అత్యధిక ఉష్ణోగ్రతలు వడగాలులు వీస్తున్న నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లరాదని, ఉదయం, సాయంత్రం పూటనే పనులను పూర్తి చేసుకోవాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

గుర్తింపు లేని విద్యా సంస్థలను రద్దు చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు

నవతెలంగాణ-నల్లగొండ

కార్పొరేట్, ప్రయివేట్ యజమాన్యానికి జిల్లా అధికారులు కొమ్ముగాస్తున్నారని, గుర్తింపు లేని విద్యా సంస్థలను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా పుట్టగొడుగుల అనేక విద్యాసంస్థలు వెలువెత్తుతున్నాయని, వాటికి అసలు పర్మిషన్ లేకుండా ముందుగానే అడ్మిషన్ తీసుకుంటూ అడ్మిషన్ పేరుతో, ఫీజుల పేరుతో, అలాగే ట్యూషన్ ఫీజులు వేలాది రూపాయలు విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. సీబీఎస్ సిలబస్ స్కూల్ పెట్టాలంటే స్థలం రెండు ఎకరాలపైన స్థలం విస్తీరంగా ఉండి క్వాలిఫై టీచర్స్, విశాలమైన తరగతి గదులతో ఆట స్థలం, ల్యాబ్, లైబ్రరీ ప్రభుత్వం నుండి పర్మిషన్, ఫైర్, పర్మిషన్స్ వచ్చిన తర్వాతే అడ్మిషన్ తీసుకోవాలని అన్నారు. సిబిఎస్ పేరుతో విద్యను అంగట్లో సరుకుగా మార్చి ప్రచార ఆర్భాటాలు చేస్తూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని తెలిపారు. కనీసం జీవో నంబర్ 1, 91, 46, ప్రకారం ఉండాల్సిన సదుపాయాలు లేకుండా చదువు పేరుతో దోపిడీ చేస్తున్న స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని లేదంటే సీబీఎస్ బోర్డు వెళ్లి విచారణ చేసి ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, రేణుక, కుర్ర సైదా నాయక్, రమావత్ లక్ష్మణ్, బుడిగ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



సీఎం దత్తత గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి అడ్డంకులా

- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-మర్రిగూడ



సీఎం దత్తత గ్రామమైన మర్రిగూడ మండలంలోని లెంకలపల్లిలో కూడా అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు నిర్మాణ పనులు జరగకుండా కొంతమంది వ్యక్తులు కుట్ర పన్నుతున్నారని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లెంకలపల్లి గ్రామంలోని బస్టాండ్ సమీపంలో దళితులకు సంబంధించిన భూమిలో అంబేద్కర్ ఆశయ సాధన సమితి సభ్యులు రూపాయి రూపాయి పోగు చేసుకుని విగ్రహ ఏర్పాటుకు ముందుకు వస్తే కొంతమంది అగ్రకులాల నాయకులు విగ్రహ ఏర్పాటు నిర్మాణానికి పనులు జరగకుండా ఆటంకం కలిగిస్తున్నారని మండిపడ్డారు. విగ్రహ నిర్మాణ పనులు చేపట్టవద్దని స్థానిక ఎస్సై అంబేద్కర్ ఆశయ సాధన సమితి సభ్యులను పలుమార్లు మందలిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్ఎస్‌పీ జాతీయ ఉపాధ్యక్షులు జిల్లా వెంకటేష్, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మానుపాటి బిక్షం, విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు గౌడ్, తెలంగాణ అమరవీరుల ఆశయాల సమితి రాష్ట్ర అధ్యక్షులు కోరే సాయిరాం, డోలు దెబ్బ రాష్ట్ర కన్వీనర్ మలిగే యాదయ్య మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహ నిర్మాణ ఏర్పాటు పనులు అడ్డుకుంటే జిల్లా, రాష్ట్ర స్థాయిలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఎవరు అడ్డు వచ్చిన ఆగే ప్రసక్తే లేదని, తప్పనిసరిగా జూన్ నెలలో లెంకలపల్లిలో అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టి తీరుతామని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, స్వేరో మండల ఇన్‌చార్జి జిల్లా అశోక్, బీఎస్పీ మండల అధ్యక్షుడు నాగిళ్ల మారయ్య,ఎమ్ఎస్‌పీ నరపాక అంజి, అయితగోని పాపయ్య, ఏర్పుల యాదయ్య, తిప్పర్తి శ్రీరాములు, ఈసారపు లింగస్వామి, మానుపాటి అంజయ్య, మానుపాటి సతీష్, పాక కిరణ్, అంబేద్కర్ ఆశయ సాధన సమితి సభ్యులు, వివిధ సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



దశ దిన కార్యక్రమంలో పాల్గొన్న శాసనమండలి చైర్మెన్, ఎమ్మెల్యే

నవతెలంగాణ-నల్లగొండ

పట్టణంలోని ఎంఎస్ఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ ప్రయివేట్ సెక్రెటరీ కానుగుల శ్రీనివాస్ తల్లి కానుగుల రాములమ్మ దశదిన కార్యక్రమానికి ఆదివారం శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, జడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి, గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మెన్ గుత్తా అమిత్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బాగోని రమేష్, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు యామ దయాకర్, ఐతగోని స్వామిగౌడ్, గోపాల్‌రెడ్డి, హరికృష్ణ, కొండూరు సత్యనారాయణ, నాంపల్లి శ్రీనివాస్, వేముల నరసింహ, గడ్డం పశుపతి బింగి మహేష్, మాదాసు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

శివమ్మకు నివాళులు

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మున్సిపాలిటీ కార్మికురాలు మోత్కూర్ శివమ్మ ఆదివారం అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపాలిటీ నుండి రూ.10వేల ఆర్థిక సాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాసులు, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య కోనేటి కృష్ణ, జిట్ట బొందయ, జిట్టా చంద్రకాంత్ వివిధ పార్టీ నాయకులు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

నకిలీవిత్తనాలను అరికట్టాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం



చండూరు

నవతెలంగాణ-చండూరు

ఖరీఫ్ సీజన్‌లో రైతులకు విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించి, నకిలీ విత్తనాలు రాకుండా అరికట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. ఆదివారం చండూరు మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. కొన్ని విత్తన కంపెనీలు ఈ ఏడాది అదును చూసుకొని ఎంఆర్‌పీ ధరల కన్నా కొన్ని ఫర్టిలైజర్ షాపులు అధికంగా అమ్ముతున్నట్లు, రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. గత ఏడాది నకిలీ విత్తనాల వలన తెగుళ్ల వలన దిగుబడి రాక రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాణ్యమైన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచుతామని చెప్పి సరఫరా చేయడం లేదన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సన్న, చిన్న కారు రైతాంగానికి సబ్సిడీ రూపంలోఎరువులు, విత్తనాలు అందించే వారని, ఈ మోడీ రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగానికి విరుద్ధంగా సన్నచిన్న కారు రైతాంగానికి సబ్సిడీలను ఎత్తివేసిందని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. నల్లగొండ జిల్లాలోని కొండమల్లేపల్లి కేంద్రంగా నకిలీ విత్తనాలు సరఫరా చేస్తున్నారని పేర్కొన్నారు. మంచి కంపెనీ విత్తనాలు రైతులు కోరుకునే విత్తనాలు బ్లాక్ చేసి, విత్తనాలు కొరత ఉన్నాయని పేరుతో 400 నుండి 500 వరకు అదనంగా రేటు ఇచ్చిన వారికి విత్తనాలు సరఫరా చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, వ్యవసాయ అధికారులు తనిఖీలు చేసి, కల్తీ విత్తనాలు అరికట్టే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతులందరికీ పరిమితులు లేకుండా సరిపోయిన అన్ని విత్తనాలు, ఎరువులు సబ్సిడీలో అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) చండూర్ మండల కార్యదర్శి మొగుదల వెంకటేశం, మండల కమిటీ సభ్యులు చిట్టిమల్ల లింగయ్య, కొత్తపల్లి నరసింహ, గౌసియా బేగం పాల్గొన్నారు.



నాంపల్లి

నాంపల్లి : ఖరీఫ్ సీజన్‌లో రైతులకు విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించి, నకిలీ విత్తనాలు రాకుండా అరికట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు. ఆదివారం నాంపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, పల్లేటి వెంకటయ్య, మల్గిరెడ్డి దశరథరెడ్డి, నాంపల్లి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్, జగ్జీవన్‌రావుల ఆశయ సాధనకు కృషి

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-చింతపల్లి



అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రావుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం చింతపల్లి మండలం చాకలిశేరిపల్లి గ్రామంలో డాక్టర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రావుల విగ్రహాలను ఎమ్మెల్యే ఆవిష్కరించి మాట్లాడారు. అంబేద్కర్ ఆలోచనా విధానాలే దేశానికి శ్రేయస్కరమని భావించటం వల్లే తెలంగాణ ప్రభుత్వం ఆ మహనీయుడికి 125 అడుగుల ఎత్తయిన విగ్రహాన్ని నిర్మించిందని గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయాలకు రూపం కేసీఆర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం బడుగుబలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి జడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,బిసి సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్,యస్టి సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్,బిఆర్ఎస్ నాయకులు మాస భాస్కర్,ఉడుత అక్రం,అండేకార్ వెంకటేష్,పొగాకు శ్రీశైలం,కేతావత్ శ్రీను నాయక్,కేశగోని రవీందర్, సర్పంచ్ బొల్లం మల్లమ్మ జంగయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఇందిరాపార్క్ వద్ద వీవోఏల మహాధర్నా

నవతెలంగాణ-నాంపల్లి

నేడు ఇందిరాపార్కు వద్ద వీఓఏల మహాధర్నా నిర్వహిస్తున్నారని, ఈ ధర్నాను విజయవంతం చేయాలని వీవోఏల మండల అధ్యక్షురాలు ఎస్‌కే. సైదా బేగం పిలుపునిచ్చారు. ఐకేపీ వీఓఏలు తమ సమస్యల పరిష్కారం కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 42వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా నాంపల్లి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు నిర్వహించిన సమ్మెలో వీవోఏల మండల అధ్యక్షురాలు ఎస్‌కే. సైదా బేగం పాల్గొని మాట్లాడారు. 42 రోజులుగా వీవోఏ లు సమ్మె చేస్తున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో ఈనెల 29న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో వివోఏ లు మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నారని, ఈ మహా ధర్నా కార్యక్రమంలో వివోఏలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంతోష, రోజా రాణి, కవిత, జ్యోతి, లక్ష్మమ్మ, మస్తాన్ బేగం తదితరులు పాల్గొన్నారు.


మర్రిగూడ : మర్రిగూడ మండల కేంద్రంలో ఐకేపీ వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 42వ రోజుకు చేరుకుంది. ప్రభుత్వ కాలయాపన చేయకుండా తక్షణమే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని మండలంలోని పలు గ్రామాల వివోఏలు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. నేడు హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద జరిగే సభకు మండలం నుండి వివోఏలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఓఏల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రంగినేని చంద్రకళ, పానుగంటి పద్మ మానస, శోభ, జ్యోతి, సుమలత, కరుణ, యాదమ్మ పురుషోత్తం, సిరియాల, పాపాచారి, గోపాల్, తదితరులు, పాల్గొన్నారు.

ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మునుగోడు

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని టీజేఏసీ అధికార ప్రతినిధి తోట నరసింహాచారి డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని ఉద్యమకారులతో కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అంబేద్కర్ విగ్రహానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం రాజకీయంగా ఆర్థికంగా సంక్షేమ పరంగా నష్టపోయిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి జూన్ 2 న ఉద్యమకారులకు గౌరవ సత్కారాలు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కురెళ్ళ ఉదయ్ కృష్ణ, పాలకూరి నరసింహ, మాధగోని నరేందర్‌గౌడ్, జడిగం సతీష్ కుమార్, ఏడుకొండ నరసింహ, గుంటి వెంకన్న, గంజి రామ్మూర్తి, గంగరాజు యాదవ్, పోలే ఎంకన్న , అక్కినపల్లి సతీష్ , నేరేటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో కారు బీభత్సం



నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

పట్టణంలోని సాగర్ రోడ్డు వద్ద గల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఆదివారం మధ్యాహ్నం కారు బీభత్సం సృష్టించింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నిడమనూరు మండలం నారమ్మగూడెంకు చెందిన చక్రధర రాజు తన కుటుంబ సభ్యులతో పట్టణానికి షాపింగ్కు వచ్చి తన కారును రోడ్డు పక్కన పార్కింగ్ చేసి దుకాణంలోకి వెళ్లారు. తిరిగివచ్చి కారు ఎక్కే సమయంలో ఆర్టీసీ బస్టాండ్ వైపు నుంచి రాజీవ్ చౌక్ వెళ్లే టీఎస్ 10 యూబీ 2541 నెంబర్ గల తెల్లని కారు అతివేగంతో వచ్చి అదుపుతప్పి రోడ్డుపక్కనకు దూసుకొచ్చింది. చక్రధర రాజుకు చెందిన కారుతో పాటు బైక్ను ఢీకొట్టడంతో రోడ్డు పక్కన నిలిపిన కారు దుకాణంలోకి దూసుకెళ్లింది. అదే సమయంలో సైకిల్ పై వస్తున్న గుడిమెట్ల రాజేశ్వరిని కారు ఢీకొట్టడంతో ఆమెకు తీవ్ర గాయం అయింది. దీంతో స్థానికులు ఆమెను ఆటోలో ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో రెండు కార్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. కాగా అతివేగంగా వచ్చి ఢీకొట్టిన తెల్లని కారులో నలుగురు యువకులు ప్రయాణిస్తుండగా కారులో తాగిన బీరు బాటిల్లు లభ్యమయ్యాయి. మద్యం మత్తులో కారును అతివేగంగా నడిపినట్టు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఘటన జరిగిన తరువాత యువకులు కారును అక్కడ వదిలేసి వెళ్లిపోయారు. మద్యం మత్తులో అతివేగంగా కారు నడిపిన యువకులను పోలీసులు గుర్తించే పనిలో ఉన్నారు. సాగర్ రోడ్డులో సీసీ కెమెరాలు పరిశీలిస్తే యువకుల ఆచూకీ తెలిసే అవకాశం ఉండగా నలుగురిలో ఇద్దరికీ స్వల్ప గాయాలు అయ్యాయని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ మేరకు టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



నందికొండ ప్రజల కల సాకారం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే

- ఎమ్మెల్యే నోముల భగత్
- ఇంటింటికి తిరిగి పట్టాల పంపిణీ

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ ప్రజల 50యేండ్ల కల సాకారం చేసిన చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. ఆదివారం నాగార్జునసాగర్ హిల్ కాలనీలో మన వార్డుకు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎమ్మెల్యే భగత్ పాల్గొని ఆన్‌లైన్‌లో నమోదుచేసుకొని రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకున్న మొత్తం 1,800 పట్టాలకు గాను మొదటి విడతగా 58, 59 జీవో ప్రకారం 558 ఇండ్ల పట్టాలను ఇంటింటికి తిరుగుతూ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..గత పాలకులు నందికొండలో ఇండ్ల పట్టాలు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేశారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గ్రామ పంచాయితీగా కూడా లేని నాగార్జునసాగర్ సాగర్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవతో నందికొండ మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడంతో పాటు నందికొండ అన్ని విధాలా అభివృద్ధి చేస్తూ..ప్రజల 50యేండ్ల సొంతింటి కలను తీరుస్తున్నందుకు కేసీఆర్‌కు ఋణపడి ఉంటామని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మెన్ ఇరిగి పెద్దులు, రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మెన్ యడవెల్లి విజేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి, మార్కెట్ చైర్మెన్ జవాజి వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మెన్ మంద రఘువీర్ బిన్నీ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మోదుకూరి రాంబాబు, కౌన్సిలర్ మంగతా నాయక్,ఎమ్మార్వో సైదులు, టౌన్ అధ్యక్షుడు సతీష్, టౌన్ ప్రధాన కార్యదర్శి భూష రాజుల కృష్ణ, కో ఆప్షన్ మెంబర్ బషీర్, వార్డు అధ్యక్షులు కండేల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మొదటి దశ ప్రవేశాలకు ఆహ్వానం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని చర్లపల్లిలో గల సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను మొదటి దశ ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ షేక్ సుల్తానా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. టీజీయూజీ సెట్ - 23 అర్హత సాధించిన విద్యార్థులు తమ కళాశాలలో అందుబాటులో ఉన్న బీఏ, సీబీసీస్ (హెచ్ఇపి), బీఎస్సీ (ఫిజికల్ సైన్స్) గ్రూపులలో చేరదలచిన వారు జూన్ 1వ తేదీన బి.ఎస్సి (లైఫ్ సైన్స్) , బి.జెడ్.సి, గ్రూపులో చేరదలచిన వారు జూన్ 2న, బీకామ్ (జనరల్), బీకామ్.(కంప్యూటర్) ,బిజినెస్ అనలిటిక్స్ గ్రూపులలో చేరదలచిన వారు జూన్ 3న పదో తరగతి మెమో, ఇంటర్ హాల్ టికెట్, మెమో, టీజీయూజీసెట్ 2023 హాల్ టికెట్, కులం, ఆదాయం బోనఫైడ్ సర్టిఫికెట్, టీసీ, ఆధార్ కార్డు తో హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. పైన తెలిపిన అన్ని ధ్రువ పత్రాలు ఒరిజినల్స్‌తో పాటు 2 సెట్ల జిరాక్స్ కాపీలు, 5 పాస్ పోర్టు సైజ్ ఫోటోలతో హాజరై కళాశాలలో ప్రవేశం పొందాలని తెలిపారు. ఈ అవకాశం అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎన్టీఆర్ తెలుగోడి ఆత్మగౌరవ ప్రతీక

- ఘనంగా శతజయంతి ఉత్సవం
- భారతరత్న ఇవ్వాలని నాయకుల డిమాండ్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలుగోడి ఆత్మగౌరవ ప్రతీక.. తెలుగు వాణికి వెలుగులనద్దిన మహానీయుడు.. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పనిచేసిన మాజీ జిల్లా అధ్యక్షులు కటికం సత్తయ్యగౌడ్, సీనియర్ నాయకులు తుమ్మల మధుసూదన్‌రెడ్డి, నియోజక వర్గ కోఆర్డినేటర్ ఎల్వీ యాదవ్‌లు కొనియాడారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం హైదరాబాద్ రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి కూడా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ పేదల పాలిట దేవుడని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, వారి రాజకీయ, సామాజిక చైతన్యానికి కృషి చేసిన మహానుభావుడని కొనియాడారు. రాబోయే రోజుల్లో తెలుగువారి అభ్యున్నతి కోసం, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలోకి చైతన్య వెలుగులను తీసుకువచ్చిన దివంగత నేత ఎన్టీఆర్‌కు వెంటనే భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కసిరెడ్డి శేఖర్‌రెడ్డి, ఆకునూరి సత్యనారాయణ, కూరెళ్ల విజయ్‌కుమార్, గుండు వెంకటేశ్వర్లు, బక్కతోళ్ల ఇస్తారి, పాలడుగు నాగరాజు, వనమా మనోహర్, ఎంకేఐ సిద్ధిక్, మహేశ్వరం గోపాల్, కంచనపల్లి క్రాంతికుమార్, జంపాల చంద్రశేఖర్, వీర్ల పరమేష్, అండెం తిరుపతయ్య, గుత్తా శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ: ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు పట్టణ పార్టీ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అధ్యక్షతన ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహంకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పి చైర్మన్ సిడి రవికుమార్ మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ ప్రవేశ పెట్టిన ప్రజా హిత కార్యమాలే ఈరోజు దేశంలో వేరే పార్టీలు, నాయకులు మేనిఫెస్టోలు ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని చెప్పారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ ప్రజలసమస్యల పరిష్కారం కోసం ముందు ఉండి పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు నసీరోద్దీన్ బాబా, మండల కన్వీనర్ చిలకల వెంకన్న, రాష్ట్ర దళిత అధికార ప్రతినిధి నూక పంగు కాశయ్య, గంధం శ్రీనివాస్, మచ్చా సైదులు, రావిరాల నాగేందర్, నుసుమ్ నగేష్, నాయకులు ఏచూరి అనంత రాములు పోట్ల శంకర్ రావు, పగిడే పాటి రాంరెడ్డి, వరలక్ష్మి జి, రమేష్ నాయక్, లింగనాయక్, నవీన్ శోభన్ పాల్గొన్నారు.



నల్లగొండ కలెక్టరేట్

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్ కాలనీ కమ్మ సంఘం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు రాంబాబు ఆధ్వర్యంలో ఆదివారం ఎన్టీఆర్ శతజయంతి వేడుకలను కులమతాలకు, పార్టీలకు అతీతంగా నిర్వహించారు. ఈ కార్యమానికి స్థానిక ఎమ్మెల్యే నోముల భగత్ ముఖ్యఅతిథిగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ రఘువీర్, బషీర్, శాఖమూరి నాగవర్ధన్, ప్రసాద్, కాకతీయ భవన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

హజ్-2023 యాత్రికులకు ఘన సన్మానం

నవతెలంగాణ-మిర్యాలగూడ



హజ్-2023 పవిత్ర మక్కాకు వెళ్లే యాత్రికులకు మిర్యాలగూడ పట్టణంలోని మస్జిద్ ఏ సరాయే మీరాలంలో ఆదివారం మస్జిద్ కమిటీ సభ్యులు మహమ్మద్ అస్లం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. హజ్‌కు వెళ్తున్న యాత్రికులు మొహమ్మద్ బేగ్, ఇక్బాల్ హుస్సేన్, అబ్దుల్ ఖాదర్‌లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. తొలుత మస్జిద్ ఇమాం కరీముల్లా ఖుర్ఆన్ పఠనం, సీనియర్ జర్నలిస్టు ఖాజా హమీదుద్దీన్, ఎఐఎమ్ఐఎం రాష్ట్ర కమిటి సభ్యులు హంజాఖాద్రీల నాతేకలామ్‌తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. యాత్రికులు సహనంతో ప్రక్రియ పూర్తి చేయాలని మస్జిద్ ఏ సరాయే మీరాలం కమిటీ అధ్యక్షులు మహీమూద్ అలీ అన్నారు. మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అహ్మద్ చావుష్ యాత్ర విజయవంతం కావాలని దుఆ చేశారు. ఈ కార్యక్రమంలో సమీఖాద్రి, మస్జిద్ ఇమామ్ లు అక్బర్, హౌసింగ్ బోర్డ్ మస్జిద్ కమిటీ అధ్యక్షులు ఇక్బాల్ షరీఫ్, అయుబ్ ఖాన్,,కె.నాజీముద్దీన్, నాసరుద్దీన్, యూత్ కార్యదర్శి గయాస్, యూసుఫ్ జిలాని, అబ్దుల్ ఖాదర్, వాజిద్, జానీ, నజీర్, ఆయాజ్ సాది, నాహీద్, ముజీబ్, ఆరిఫ్ అలీ, టీచర్లు హఫీజ్, మక్బూల్, రిజ్వాన్, యూనస్, ఆసిఫ్ అలీ, కరీం, అబ్బాస్, ఖాజా, జైద్ తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మ తల్లి పండగలో ఎమ్మెల్యే సైదిరెడ్డి

నవతెలంగాణ-చింతలపాలెం

అడ్లూరు గ్రామంలో మహిళ అధ్యక్షురాలు గడ్డం రమణ నిర్వహిస్తున్న మైసమ్మ తల్లి పండగకి ఎమ్మెల్యే సైదిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు మైసమ్మ తల్లి పండుగ, ఉపసర్పంచ్ జట్టి రామాంజనేయరెడ్డి ఇంట్లో వీర్ల కొలువు వేడుకలో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఇట్టి పండుగ శుభాకాంక్షలు ఆ కుటుంబసభ్యులకు బంధు వర్గానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్‌కు భారతరత్న అవార్డు ఇవ్వాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవం ఆదివారం టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి పార్టీ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ అధికార ప్రతినిధి సోమగాని నరేందర్‌గౌడ్ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కే. వలీ, టిడిపి పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు రామ జోగి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఎన్టీఆర్‌కు భారతరత్న అవార్డు ఇవ్వాలన్నారు. నాటక రంగానికి నందమూరి రామారావు చేసిన కృషికి చిరస్మరణీయమని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మీసాల సైదులు, గుండు వెంకటేశ్వర్లు, తమ్మిశెట్టి రాములు, చంద్రగిరి, సాంబ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సినీ తార అనసూయ కోదాడకు రాక

• యువతి షాపింగ్ మాల్ నేడు ప్రారంభం

నవతెలంగాణ-కోదాడరూరల్

నేడు పట్టణంలోని విజయవాడకు వెళ్లే ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన యువతి షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి సినీతార అనసూయ వస్తున్నారని నిర్వాహకులు కే.అనిష్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతి ఫ్యాషన్స్‌ను సరికొత్తగా ఏర్పాటు చేశామని, సరసమైన ధరల్లో మహిళల ఫ్యాషన్‌కి అనుగుణంగా, ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా పట్టణంలోనే ఏర్పాటు చేశామని తెలిపారు. నేడు ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు కూడా ప్రకటించామని చెప్పారు. ఈ అవకాశాన్ని పట్టణవాసులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.



నేడు స్నేహిత ఉమెన్స్ ఆర్గనైజేషన్ ద్వితీయ వార్షికోత్సవం

నవతెలంగాణ-కోదాడరూరల్

నేడు స్నేహిత ఉమెన్స్ ఆర్గనైజేషన్ ద్వితీయ వార్షికోత్సవం స్థానిక పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ఫౌండర్ చైర్మెన్ మాతంగి శైలజ ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి అరుణోదయ సంయుక్త సమాఖ్య జాతీయ అధ్యక్షురాలు విమలక్క, దరువు అంజన్న, తెలంగాణ ప్రజా గాయకులు ఏపూరి సోమన్న , జబర్దస్త్ టీం దొరబాబు, వెంకీ మంకీ, జీవన్ వస్తున్నట్లు తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి పట్టణ ప్రముఖులు ప్రజాప్రతినిధులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



కాంగ్రెస్ వెలిశాల గ్రామ కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో గ్రామకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామ శాఖ అధ్యక్షులుగా దూపటి అశోక్, ఉపాధ్యక్షులుగాఆలకుంట్ల లింగయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆ పార్టీ మండలఅధ్యక్షులు ఎలిసోజ్ నరేష్ మాట్లాడారు.ప్రతిఒక్కరూ అహర్నిశలు పనిచేసి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలని కోరారు.ఆ పార్టీ పార్టీతోనే సకల జనులకు న్యాయం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌సీనియర్ నాయకులు పోరెడ్డి సోమిరెడ్డి, మాజీ సర్పంచ్ బైరెడ్డి సోమిరెడ్డి, మెరుగు సోమన్న, చిలుకల శ్రీశైలం, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరు అంబేద్కర్, తుంగతుర్తి మైనారిటీ సెల్ చైర్మెన్ మహ్మద్‌హాఫీజ్, గుండెపురి ఎంపీటీసీ ధరావత్ జుమ్మిలాల్, సర్పంచులు రామోజీ, ప్రేమ్‌ప్రసాద్, వెలిశాల గ్రామనాయకులు ఎల్లాంల మల్లేశ్, కడారి మల్లేష్, కుంభం వంశీ, చందు తదితరులు పాల్గొన్నారు.



దేవాలయానికి రూ.30 వేల విరాళం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణ పరిధిలోనే కొమరబండ గ్రామంలో గంగమ్మ తల్లి దేవాలయ అభివృద్ధికి రూ.30వేల విరాళంను ఓయూ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు కందుల మధు దేవాలయ కమిటీ సభ్యులకు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల ఫోరం జిల్లా అధ్యక్షుడు కారింగుల అంజాన్ గౌడ్, బత్తుల కిట్టు, గ్రామ పెద్దలు, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎవరి కోసం ఈ దశాబ్ది ఉత్సవ ఆర్భాటాలు?

• జూన్ 2నుండి 12వరకు జరిగే దీక్ష దివాస్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

తెలంగాణ ప్రభుత్వం జూన్ 2 నుండి 22 వరకు నిర్వహించనున్న దశాబ్ది ఉత్సవ ఆర్భాటాలు ఎవరి కోసమని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ ఆరోపించారు.ఆదివారం సూర్యాపేట జిల్లాకేంద్రంలోని విక్రమ్ భవన్ లో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సొమ్మును విచచ్చలవిడిగా ఖర్చు చేయడానికి, వివిధ కార్యక్రమాలు తలపెట్టి, అందుకు తగిన బడ్జెట్ కూడా కేటాయించిందన్నారు. కానీ గత 2 నెలలుగా రైతులు ఐకేపీసెంటర్లలో ధాన్యం పోసి ఉంచితే, గోనె సంచులు లేవని, లారీలు రావట్లేదు అని దాన్యం కొనుగోళు నిలిపివేశారని, కొత్త ఆసరా పెన్షన్ల ఊసే లేదన్నారు.ఉద్యోగులకు జీతాలు లేవు.. ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయన్నారు. ఇవన్నీ ప్రభుత్వం కళ్ళకు కనబడుటలేదన్నారు.ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్,పార్టీ జిల్లా నాయకులు గొడ్డలి నర్సయ్య, పేర్ల నాగయ్య, వేర్పుల లక్ష్మయ్య, మట్టపల్లి అంజయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా రాంజీ, జీవన్, పద్మ తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

క్రీడాకారులు తమ నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని జన్నారెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ జన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో శాంతి రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడాకారుల శిబిరాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. శాంతిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిడి నాగమణి, పీఈటీలు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేకవిధానాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమాలకు కార్యకర్తలు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం స్థానిక సీతారామ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన పార్టీ సూర్యాపేట నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రధానమంత్రి మోడీ మతతత్వంపేరుతో ప్రజల్లో విద్వేషాలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు.కార్పొరేట్ శక్తులకు దేశసంపదను కట్టబెట్టి ప్రజా సంక్షేమాన్ని విస్మరించారని విమర్శించారు. ప్రజాచైతన్యంతో బీజేపీ మనువాదాన్ని మట్టుపెట్టాలన్నారు. రాబోయే ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. గ్రామీణప్రాంతాల్లో ప్రజాసమస్యలను వెలికి తీసి ప్రజాక్షేత్రంలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.సూర్యాపేట నియోజకవర్గంలో పార్టీ పూర్వ వైభవానికి ప్రతి కార్యకర్త పట్టుదలగా కృషిచేసి బలమైన పార్టీగా తీర్చిదిద్దాలని కోరారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు 'అంతర్జాతీయ-



జాతీయ- రాష్ట్ర పరిస్థితి' అనే విషయంపై క్లాసును బోధించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోటగోపి, జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్, ధనియాకుల శ్రీకాంత్, వీరబోయిన రవి, చిన్నపంగనర్సయ్య, కొప్పుల రజిత,మేకనబోయిన సైదమ్మ, పార్టీ చివ్వెంల మండల కార్యదర్శి బచ్చలకూర రామ్‌చరణ్, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి మందడి రాంరెడ్డి, వ్యవసాయకార్మిక సంఘం జిల్లా సహాయకార్యదర్శి నల్లమేకల అంజయ్య, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సానబోయిన ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఒక వ్యక్తి కాదు..మహోన్నతమైన శక్తి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సినీ నటుడు, మాజీ సీఎం నందమూరి తారకరామారావు ఒక వ్యక్తి కాదు మహోన్నతమైన శక్తి అని సినీ, రాజకీయరంగంలో మకుటం లేని మహనీయునిగా వెలుగొందాడని, తెలుగువారి ఆత్మగౌరానికి చేసిన కృషి ఎనలేనిదని తెలుగుదేశం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ దారోజు జానకిరాములు అన్నారు.ఆదివారం జిల్లాకేంద్రంలోని ఎన్టీఆర్ పార్క్‌లో ఎన్టీఆర్ శతజయంతిని పురస్కరించుకొని ఆ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా నివాళులర్పించారు.కేక్ కట్ చేశారు.అనంతరం మాట్లాడుతూ 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీ నుంచి ఏర్పాటు చేసి తొమ్మిది నెలల అనతికాలంలోనే ఆనాటి ఆంధ్రప్రదేశ్‌లో అధికారం లోకి వచ్చిన ఘనత ఆయనకే దక్కిందని కొనియాడారు.ఆయన హయాంలో కిలో రెండు రూపాయల పథకం, జనతా వస్త్రాలు పంపిణీ, ఆస్తిలో స్త్రీలకు సమాన వాటా కల్పించారని చెప్పారు.పరిపాలనలో జవాబుదారీతనం ఉండేలా సంకల్పించాడని, ప్రజలకు రాజకీయ చైతన్యం పెంపొందేలా చేసిన కృషి ఎనలేనిదని



నేరేడుచర్లలో...

పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గాజుల వెంకన్న, ఎంపీటీసీ నాగయ్యతెలుగుదేశం వివిధ మండలాల నాయకులు



సూర్యాపేటలో..

చౌడోజు వీరాచారి, గోవిందాచారి ఎలిమినేటి సుధాకర్‌రెడ్డి, తెలుగుదేశం మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మునీర్‌ఖాన్, శెట్టిపల్లి సైదులు, చంద్రశేఖర్, పోలోజు రామాచారి, వెంకట్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల: టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు శతవసంతాల (వందవ) జన్మదిన వేడుకలను మండలకేంద్రంలో ఆ పార్టీ నాయకులు, ఎన్‌టీఆర్ అభిమానులు ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పట్టణ నడికూడలిలో వేసవికాలం సందర్భంగా మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆ పార్టీ సీనియర్ నాయకులు పాల్వాయి రమేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టి అజేయన్నారు.ఈకార్యక్రమంలో ఏనుగంటి పుల్లయ్య చౌదరి , నిమ్మగడ్డ సుబ్బారావు చౌదరి , కుంటిగొర్ల రామచంద్రయ్య యాదవ్ , అల్లు నాభూషణం చౌదరి, సామ సైదులు, శివనేని శ్రీరాములు , చందమళ్ళ వెంకన్న, చింతలనర్సింహారావు, జింకల పిచ్చయ్యనాయుడు, ఆళ్ళ దశరథచౌదరి, రావి హశ్వంత్ చౌదరి, కుక్కపల్లిమాల్యాద్రిచౌదరి, ఎరసింఘ్ నారాయణచౌదరి, చెరుకు మల్లికిశోర్‌చౌదరి, కొల్లు వెంకటేశ్వర్‌రావుచౌదరి, కామళ్ళ వెంకయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

మట్టిపల్లి సైదులుపై పోలీసుల దాడిని ఖండించండి

నవతెలంగాణ-చివ్వెంల

మోతె మండలం విభాలపురంలో ఆదివారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో లబ్ధిదారుల ఎంపికలో జరిగిన అవకతవకలను అరికట్టాలని అర్హులైన పేదలకు డబుల్ బెడ్ల ఇండ్లు కేటాయించాలని ఆందోళన చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు, సీపీఐ(ఎం) మోతె మండలకార్యదర్శి గోపాల్‌రెడ్డి, సీపీఐ(ఎం) నాయకులపై పోలీసుల దాడులను ప్రజాతంత్రవాదులు, మేధావులు ఖండించాలని సీపీఐ(ఎం) మండలకార్యదర్శి బచ్చలకూరి రామ్‌చరణ్ డిమాండ్ చేశారు.ఆదివారం మండలంలోని వల్లభాపురంలో నిర్వహించిన గ్రామశాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. విభాలపురం గ్రామంలో లబ్ధిదారుల ఎంపికను అధికారులు ఏకపక్షంగా చేశారని, అర్హులైన పేదలకు అందడం లేదన్నారు.ఎంపికలో రాజకీయ జోక్యం ఉండకూడదన్నారు.సామరస్యంగా ఆందోళన చేస్తున్న సీపీఐ(ఎం) నాయకులపై పోలీసులు దాడి చేయడం అన్యాయమన్నారు.స్థానిక బీఆర్ఎస్ నాయకుల ప్రోత్సాహకంతోనే పోలీసులు దాడికి పాల్పడ్డారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు నాశబోయిన భూషయ్య, తుడుసు సోమయ్య, సీపీఐ(ఎం)శాఖ కార్యదర్శి దోనేటిపిచ్చయ్య, కాంపాటిఅబ్రహం, చంద్రయ్య పాల్గొన్నారు.

తుంగతుర్తి: వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులుపై మోతె ఎస్సై మహేష్ పరుషపదజాలం వాడి అమానుషంగా దాడి చేయడం హేయమైన చర్య అని, వెంటనే అతన్ని సస్పెండ్ చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ డిమాండ్ చేశారు.మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. అన్నారు.శుక్రవారం మోతె మండలంలోని విబులాపురం గ్రామంలో అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని శాంతియుతంగా చేస్తున్న ధర్నాలో స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పక్షపాతంగా ఇండ్లు, ప్లాట్లు ఉన్న వారికే డబుల్ బెడ్ రూములు ఇవ్వడం మంచిది కాదంటూ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న సందర్భంగా పోలీసులు దాడి చేసి ముఖ్య నాయకుడైన సైదులును నెట్టేసి కింద వేయపడేయడం మంచిదికాదన్నారు.ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా ఎమ్మెల్యే, పోలీసులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

మోతె: వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులుపై దాడి చేసిన ఎస్సై మహేష్‌పై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీసభ్యులు కాసాని కిశోర్ డిమాండ్‌చేశారు.నడిగూడెం మండలకేంద్రంలోని సుందరయ్య భవనం నిర్వహించిన డీవైఎఫ్ఐ మండల కమిటీ సమావేశంలో మాట్లాడారు.మోతే మండలకేంద్రంలో విభాలపుం,అప్పన్నగూడెం గ్రామాల్లోని డబుల్ బెడ్ రూమ్ అర్హులకు కాకుండా అనర్హులకు ఇవ్వడాన్ని నిరసిస్తూ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న వారిపై ఎస్సై దాడి చేయడం సరికాదన్నారు.ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి ఎస్సైను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో డీవైఎఫ్ఐ నాయకులు జమ్మి ఎల్లయ్య, సీన అంజి, వీరబాబు, సతీష్, వెంకి, దినేష్ పాల్గొన్నారు.

సూర్యాపేట: మట్టిపల్లి సైదులుపై, పేదమహిళలపై ఎస్సై మహేష్ దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని, ఈ దాడిని ఖండిస్తున్నామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బానోత్ వినోద్, ధనియాకుల శ్రీకాంత్ వర్మ లు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక వీఎన్ భవన్‌లో ఏర్పాటు చేసినవిలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు.మోతె మండలం విభలాపురం, అప్పన్నగూడెం గ్రామాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు అర్హులకు కాకుండా, అనర్హులకు ఇవ్వడాన్ని నిరసిస్తూ శాంతి యుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న వారిపై ఎస్సై మహేష్ విచక్షణ కోల్పోయి దాడి చేయడం సరికాదన్నారు.ఈ సమావేశంలో నాయకులు శ్రీనునాయక్, సుమన్, గోపి, వినయ్,తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ :మోతె మండలం విభాలపురం గ్రామంలో



హుజూర్‌నగర్‌లో...

ఆదివారం డబుల్‌బెడ్‌రూమ్ లబ్ధిదారుల ఎంపికలో జరిగిన అవకతవకలను అరికట్టాలని, అర్హులైన పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని ఆందోళన చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గోపాల్‌రెడ్డి పై, సీపీఐ(ఎం) నాయకులపైన పోలీసులు మూకమ్మడిగా దాడి చేయటాన్ని ప్రజాతంత్ర వాదులు, మేధావులు ఖండించాలని, బాధ్యులైన పోలీసులపై చర్య తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు పోసనబోయిన హుస్సేన్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని అమరవరం గ్రామశాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. హుస్సేన్ డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పంపిణీ సందర్భంగా విభాలపురం గ్రామంలో లబ్ధిదారుల ఎంపిక అధికారులు ఏకపక్షంగా చేశారని, అర్హులైన పేదలకు అందటం లేదని, లబ్ధిదారుల ఎంపికల్లో రాజకీయ జోక్యం ఉండకూడదన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) ప్రజా సంఘాల నాయకులు షేక్ ఖాసీం, కదిర రామ నరసమ్మ, షేక్ సైదా, తేనే సీతారాములు, తేనే బాల సైదులు, కృష్ణారెడ్డి, సీఐటీయూ నాయకులు కందుల వీరస్వామి, బుద్ధిబాల సైదులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల అండదండలతోనే పోలీసుల దాడి

పెన్‌పహాడ్:బీఆర్ఎస్ నాయకుల ప్రోత్సాహంతోనే ప్రజా సంఘాల నాయకుడు మట్టపల్లి సైదులు, ఇతర నాయకులపై పోలీసులు దాడి చేశారని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డీ అంజిబాబు అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోతే మండలం విభళపురం గ్రామంలో అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న సీపీఐ(ఎం), వ్యవసాయ కార్మిక సంఘం నాయకులపై పోలీసు దాడులు చేయడం దారుణమన్నారు. ఈ దాడిని అన్నివర్గాల ప్రజలు ఖండించాలని, బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులపై పెట్టిన అక్రమ కేసును ఎత్తి వేయాలని అర్హులైన పేదల లిస్టు ఫైనల్ చేసి వారికి డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

నాగారం:మోతే మండలం ఎస్సై మహేష్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని సీఐటీయూ జిల్లా అనుబంధ సంఘం అధ్యక్షులు అనంతుల మల్లయ్య అన్నారు. నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మోతే మండలం విబులాపురం గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేయాలని సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న పార్టీ జిల్లా సభ్యులు మట్టిపల్లి సైదులును గల్ల పట్టి విచక్షణరహితంగా చేసిన దాడిని ఖండిస్తున్నారన్నారు. జిల్లా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తక్షణమే ఎస్ఐ మహేష్‌ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోఎలుక సోమయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షులు వంగాల శేఖర్, మల్లెపాక సోమయ్య, రవిశంకర్, పానుగంటి వెంకన్న, మండల కార్మికులు పాల్గొన్నారు.



ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002-2003 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అలనాటి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.20 ఏండ్ల కింద విడిపోయిన విద్యార్థులు ఒకేచోట కలిసి సంతోషాన్ని వ్యక్తం చేశారు.అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, చంద్రారెడ్డి,రంగారెడ్డి, చిన్నప్ప, సువర్ణ, వెంకటరెడ్డి, శ్రీనివాస్, స్థానిక ప్రధానోపాధ్యాయులు, శ్రీనివాసరావు, పూర్వ విద్యార్థులు సతీష్,యుగంధర్, సోమిరెడ్డి, సైదులు, శ్రీకాంత్,సైదయ్య, భాస్కర్,చిరంజీవి, శేఖర్,గాంధీ, కిరణ్,రామకృష్ణ,నరేష్,సందీప్,సరిత,సునీత,సంధ్య,రేవతి, లక్ష్మీ,జనక, మదార్ బి.కల్యాణి,జ్యోతి, జానిభేగం, పర్వీన్, తదితరులు పాల్గొన్నారు.



సేవా కార్యక్రమాలు అభినందనలు

నవతెలంగాణ-సూర్యాపేట

వ్యాపారవేత్త వెంపటి శ్రీనివాస్ జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, కిరాణా ఫ్యాన్సీ అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్మిడి లక్ష్మీనారాయణ లు అన్నారు.ఆదివారం జిల్లాకేంద్రంలోని దురాజ్‌పల్లి వివేకానంద వృద్ధాశ్రమంలో వెంపటి శ్రీనివాస్ మూడవవర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు వెంపటి తేజ ఆశ్రమానికి గ్లాసులు, ప్లేట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపారవేత్తగానే కాకుండా సమాజ సేవకుడిగా వెంపటి శ్రీనివాస్ ప్రజలకు మెరుగైన సేవలందించారన్నారు.వెంపటి శ్రీనివాస్ ఆశయాలను ఆయన కుటుంబసభ్యులు ఆచరణలో చేసి చూపెడుతున్నారన్నారు.నిత్యం ప్రజల మన్ననలు పొందడం గొప్ప విషయమన్నారు.అనంతరం వృద్ధాశ్రమంలోని వృద్ధులకుఅన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బండి శ్రీనివాస్,పోలా రాధాకృష్ణ,ఎర్రంశెట్టి ఉపేందర్, బండారియాదగిరి, వెంపటినాగరాజు, మధు, మిర్యాలవెంకటేశ్వర్లు, వెంపటి శ్రీనివాస్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

మొగ్గయ్యగూడెం రోడ్డుకు మోక్షం కలిగేన?

• శంకుస్థాపన చేసి ఏడాదవుతున్నా మొదలుకాని పనులు

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని మొగ్గయ్యగూడెం రోడ్డు గుంతలమయమై రాకపోకలకు ఇబ్బందిగా మారింది.వర్షాకాలం వస్తే చందుపట్ల నుండి మొగ్గయ్యగూడెంకు వెళ్ళడానికి ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతుండేవారు.సమస్యను విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో గతేడాది మే నెలలో మొగ్గయ్యగూడెం చెరువు అలుగు వద్ద బ్రిడ్జి నిర్మాణానికి బీటీ రోడ్డు కు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు.



సంవత్సర కాలంలో బ్రిడ్జి నిర్మాణం జరిగినప్పటికీ, బీటీ రోడ్డు నిర్మాణపనులు మొదలు పెట్టలేదు.నెలరోజుల్లో వర్షాకాలం మొదలవుతుండడంతో ప్రజలు ఈ ఏడాది కూడా తిప్పలు తప్పేటట్లు లేవని ఆందోళన చెందుతున్నారు. దీనిపై మంత్రి జగదీశ్‌రెడ్డి స్పందించి వెంటనే బీటీ రోడ్డు నిర్మాణపనులు మొదలుపెట్టే విధంగా అధికారులను ఆదేశించాలని, జెడ్పీటీసీ ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రామపంచాయతీ కావడంతో ప్రజలు పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

బీటీ రోడ్డు నిర్మాణపనులను వెంటనే ప్రారంభించాలి

బీజేపీ యువమోర్చా మండల అధ్యక్షుడు-చిట్టిబాబు(మొగ్గయ్యగూడెం)



మంత్రి జగదీశ్‌రెడ్డి బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసి ఏడాది గడుస్తున్నా పనులు మొదలు కాకపోవడం ఆశ్చర్యంగా ఉంది.మొగ్గయ్యగూడెం గ్రామస్తులు వర్షాకాలం వస్తుండడం ఊరి నుంచి బయటకు వెళ్లడానికి తిప్పలు తప్పేటట్లు లేవు.బీటీ రోడ్డు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలి.

మోతె ఎస్ఐని సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-మునగాల

అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇండ్లను మంజూరు చేయాలని కోరుతూ శాంతి యుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ(ఎం) నాయకుల పై దాడి చేసిన మోతె ఎస్ఐ మహేష్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.మోతె మండలం విభళాపురం అప్పన్న గూడెం గ్రామాల్లో అనర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కేటాయించారని తెలిపారు.అర్హులకు ఇండ్లు కేటాయించాలని ఆందోళన చేస్తున్న వ్యవసాయ కార్మిక సం ఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు మహిళా కార్యకర్తల పై పోలీసులు దౌర్జ న్యం చేయటం ఎంత వరకు సమంజస మని ప్రశ్నించారు. సీపీఐ(ఎం) నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తి వేయాలని కోరారు. తప్పుడు కేసులకు భయపడేదిలేదని, పేదలకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని హెచ్చరించారు.



నర్సయ్య మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు

నవతెలంగాణ-నాగారం

ఫతేపురం నరసయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరిగారి ప్రీతం అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పసునూరు గ్రామానికి చెందిన పతేపురం నరసయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. నాగరిగారి ప్రితం అతని భౌతికయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇటీవల పసునూరు గ్రామానికి చెందిన సుధ గానిసోమక్క మరణించిన నేపథ్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి ఇరువురి కుటుంబాలకు రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు తిరుమల ప్రగ అనురాధ, మండల నియోజకవర్గ ఇన్‌చార్జి గుడిపాటి నరసయ్య, మండల అధ్యక్షులు తోడుసు లింగయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కమటం శ్రీనివాస్, పంది శ్రీనివాస్, చిత్తలూరి వెంకటయ్య, మామిడి నాగయ్య, మల్లెపాక రవి, మల్లెపాక శ్రీను, మామిడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

యాదగిరి కుటుంబసభ్యులకు పరామర్శ

నవతెలంగాణ-ఆలేరురూరల్



మండలంలోని కొల్లూరు గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాజుల యాదగిరి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి పరామర్శించి మనోధైర్యం తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, మాజీ సర్పంచ్ దానియేలు, గ్రామశాఖఅధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి, నాయకులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సురవరం ప్రతాపరెడ్డి జయంతి

నవతెలంగాణ-భువనగిరి

జిల్లా గ్రంథాలయంలో సురవరం ప్రతాపరెడ్డి 128వ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు.జిల్లా గ్రంథాలయ చైర్మెన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్ ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా అమరేందర్‌గౌడ్ మాట్లాడుతూ సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణలో రాజకీయ సాంఘిక చైతన్యం తీసుకొచ్చిన మహా వ్యక్తి అన్నారు.పత్రికా సంపాదకుడిగా, గ్రంథాలయ ఉద్యమకారుడిగా, క్రియాశీల ఉద్యమకారుడిగా ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది టి.యాదగిరిస్వామి పాల్గొన్నారు.

రైతులు నకిలీవిత్తనాలపై అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-అడ్డగూడూరు

రైతులు నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా ఉండాలని, విత్తనాల కొనుగోలులో మోసపోవద్దని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మెన్ మందుల సామేలు కోరారు.తన నివాసం ధర్మారం గ్రామంలో రైతులతో విలేకర్లతో మాట్లాడారు.సీఎం కేసీఆర్ కల్తీవిత్తనాలు అమ్మే వారిపై కఠినచర్యలకు ఆదేశించారన్నారు. రైతులు నమ్మకమైన దుకాణంలో బిల్లు తీసుకుని విత్తనాలు కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు.నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న వారిని గుర్తించి అగ్రికల్చర్ అధికారులకు ఫిర్యాదుచేయాలన్నారు.విత్తనంలో మోసపోతే ఆరుగాలం శ్రమ పెట్టుబడి వృథాకావడంతో పాటు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి రాకుండా రైతులు నకిలీ విత్తనాలపై దృష్టి సారించి,బిల్లులు లేకుండా ఆంధ్ర రాయలసీమ నుండి వచ్చి ఇక్కడ ఏజంట్లను పెట్టుకుని అమ్మే విత్తనాలను కొనుగోలు చేయొద్దన్నారు.ధాన్యం కొనుగోలుకేంద్రాలలో ధాన్యం రాసులు ఇంకా 50 శాతం పైగా ఉన్నాయన్నారు.లారీల కొరతతో గొనుగోలు జాప్యం జరుగుతుందన్నారు.రోజు పనిలేక బీహార్ హమాలీలు వెళ్లిపోయారని, రైతులు తడిసిన ధాన్యం ఆరబెట్టి తూర్పారాబట్టాక మిల్లర్లు కొర్రీలు పెడుతున్నారని, తరుగు తీస్తున్నారన్నారు.లారీల వారు అదనంగా వసూళ్లు చేస్తున్నారన్నారు. ఈసమస్యను డీఎం గోపి దృష్టికి తీసుకెళ్లారు.అలాగే మండలపరిధిలో చౌళ్లరామారం గ్రామంలో 15 వేల మెట్రిక్ టన్నుల గోదాంను సుమారు రూ.20 కోట్లతో ప్రారంభించినా వినియోగంలోకి తేలేదన్నారు.ఈ విషయాన్ని మంత్రి గంగుల కమలాకర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.రైతు సమస్యలు తెలిసిన ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకోసం అనేక నిర్ణయాలు తీసుకోవడం, ఆనిర్ణయాలు అమలుపర్చడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ వారిపై ఆగ్రహించారు.ఈ కార్యక్రమంలో రైతులు కప్పలవెంకన్న, సందా అంజయ్య, కప్పల ముత్తయ్య, మేకల పద్మారావు, లాదినేని నాగయ్య, కప్పల ముత్తయ్య, శీలం ముత్తయ్య, శీలం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



రాంపూర్‌తండాలో ఉచిత వైద్యశిబిరం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి పట్టణంలోని ఆర్కే హాస్పిటల్‌లో పల్లెపల్లెకు వైద్యం కార్యక్రమంలో భాగంగా 96వ ఉచిత వైద్యశిబిరాన్ని తుర్కపల్లి మండలం రాంపూర్‌తండా గ్రామంలో ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ డాక్టర్ చావా రాజ్‌కుమార్ చాలా చిన్న వయస్సులో గొప్ప సంకల్పాన్ని ఏర్పరచుకొని 96 ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం మామూలు విషయం కాదన్నారు.నిర్విరామంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడానికి ఎంతో కృషి, పట్టుదల కావాలని గ్రామ సర్పంచ్ మంజుల మహేందర్‌నాయక్ అన్నారు.ఈ శిబిరంలో బీపీ, షుగర్, నరాల బలహీనత, ఎముకల దృఢత్వం, లివర్‌స్కానింగ్ వంటి పరీక్షలు నిర్వహించడం చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని, బయట 3 వేల రూపాయల ఖర్చు గల పరీక్షలను ఇక్కడ ఫ్రీగా నిర్వహించడం చాలా గొప్ప విషయమన్నారు.ఈ సదవకాశాన్ని గ్రామప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ బీపీ,షుగర్, థైరాయిడ్ వంటి దీర్ఘకాల సమస్యల వల్ల కలుగు నష్టాలను వాటిని నివారించుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ కార్యక్రమంలో దంతాల వైద్య నిపుణులు డాక్టర్ చావాఅక్షేష, ఉపసర్పంచ్ సునీత ఆచార్యనాయక్, ఎంపీటీసీ ధీరావత్ ప్రతిభ రాజేష్‌నాయక్, జెడ్పీటీసీ ధీరావత్‌నాయక్, ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్, గ్రామపెద్దలు,ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



అమ్మవారికి అభయ హస్తాలు అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు కనకదుర్గ అమ్మ వారికి సుమారు రూ.లక్ష విలువ చేసే రెండు అభయహస్తాలు, శ్రీశే మొరిగాడి నర్సయ్య కుటుంబసభ్యులు మొరిగాడి విద్యాసాగర్ , మొరిగాడి వెంకటేష్ మాధవి దంపతులు, కట్కూరి సంతోష్‌గౌడ్, మేక ఆనంద్‌గౌడ్ ఆలయకమిటీకి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ కొలుపుల హరినాథ్, బేతి రాములు, నీలంవెంకటస్వామి, పాషికంటికృష్ణ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి



విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారకరామా రావు శత జయంతి వేడుకలు భువనగిరిలో పట్టణ పార్టీ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్ గుప్త అధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. భువనగిరి పార్లమెంట్ నియోజవర్గ అధ్యక్షులు కుందారపు కృష్ణాచారి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దూసరి చంద్రశేఖర్‌గౌడ్, మాటూరి శ్రీనివాస్, నాయిని విద్యాసాగర్, మాటూరి ఆంజనేయులు, రత్నపురం నర్సింహ, సిరిపురం సైదులు, అరేపల్లిరాము, మాయసంజీవ, దాసరి కృష్ణ,భీష్మాచారి, ఇటుకలస్వామి, నల్లమాసుధనుంజయ్‌గౌడ్, ముడుగులఉపేందర్, ఉదరి శ్రీశైలం, బండి కృష్ణ, బర్ల యాదిరెడ్డి, వీరాస్వామియాదవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : పేదల పెన్నిధి మాజీ సీఎం ఎన్టీఆర్ అని టీడీపీ అధ్యక్షులు మల్‌రెడ్డి సాంభిరెడ్డి అన్నారు.ఆలేరు పట్టణంలో ఆదివారం రైల్వేగేట్ ఆవరణలో ఆ పార్టీ పట్టణ కమిటీ



ఆధ్వర్యంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ,నటరత్న,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు,ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, నంద మూరి తారక రామారావు శత జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి సాంభిరెడ్డి పూలమాలలేసి నివాళు లర్పించారు.పండ్లు, స్వీట్లు పంచారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు రాచర్ల నర్సింహులు, టీఎన్ఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు భోగ సంతోష్,పట్టణ ప్రధానకార్యదర్శి వడ్డేమాన్‌వెంకటేష్, అభిమానులు ఎండి సలీం, అలేటిఎల్లయ్య, చిమ్మిప్రభాకర్ తదతరులు పాల్గొన్నారు.



రూ.25వేల క్రీడాసామగ్రి అందజేత

నవతెలంగాణ-భువనగిరి

పట్టణంలోని అర్బన్‌కాలనీలోని 9 మంది యూత్ సభ్యులకు ఆదివారం పోలిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు 25 వేల రూపాయల విలువ గల క్రీడాసామగ్రిని క్రికెట్ కిట్, వాలీబాల్‌కిట్, బ్యాట్మెంటన్ కిట్ అందజేశారు.ఈ సందర్భంగా పొలిశెట్టి ఫౌండేషన్ అధినేత అనిల్ మాట్లాడుతూ ఆటలతో యువతలో మానసికోల్లాసంతోపాటు ప్రశాంతత దొరుకుతుందన్నారు.యువత చెడువాళ్ళ వాళ్లకు దూరమవుతారన్నారు.క్రీడలతో యువత రాణించి ఉన్నత స్థాయిలో ఎదుగుతారన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కొండ సోమయ్య, ఎండీ హమింద్‌పాషా, కొండ మురళీ, ఉదయ, చెక్కముత్యాలు, సంతోష్‌చారి, నాగయ్య, సాయిలు, సతీష్, శివ,లక్ష్మణ్ మహేష్, ఫ్రాన్సిస్, ఇలియాస్, సందీప్, శ్రీను, రమేష్, అభినేయ, సాయి కిరణ్, శ్రీధర్, గౌస్ పాల్గొన్నారు.

యాదగిరి పార్థివదేహానికి నివాళులు

నవతెలంగాణ-ఆలేరురూరల్



మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాజుల యాదగిరి అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం ఆయన పార్థీవదేహానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి,పాలసెంటర్ మాజీ చైర్మెన్ గాజుల దశరథ, మాజీ సర్పంచ్ శంకరయ్య, నాయకులు భిక్షపతి, గణేష్,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

బొక్కోళ్ల (బొక్కోని) కుంట పునరుద్ధరణపనులు ప్రారంభం



- 'నవతెలంగాణ' కథనాలకు స్పందన
- నీటిపారుదల శాఖ ఏఈ సంతోష్‌కుమార్

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలం కుంకుడుపాముల గ్రామంలోని బొక్కోల (బొక్కోని) కుంటలో అనుమతులు లేకుండా 40 ఫీట్ల లోతు వరకు మట్టి తోడేసి ప్రమాదకరంగా మార్చిన కుంటపై నిబంధనలకు విరుద్ధంగా కుంటల మట్టిలూటీ, కుంటల్లో మట్టిని అక్రమంగా తోడేస్తున్నారనే శీర్షికలతో నవతెలంగాణ ఇటీవల ప్రత్యేక కథనాలు ప్రచురించడంతో స్పందించిన నీటిపారుదల శాఖ అధికారులు ఆదివారం కుంటల్లో మట్టిని తోడేసిన వ్యక్తులకు నోటీసులు ఇచ్చారు.దీంతో కుంటలో తోడిన ప్రమాదకరగుంతలను పూడ్చడానికి ట్రాక్టర్లతో మట్టి తెచ్చి పూడ్చే పనిని ప్రారంభించారు. నీటిపారుదల శాఖ ఏఈ సంతోష్‌కుమార్ మాట్లాడుతూ కుంటలోని గుంటలో మట్టితో నిప్పి పూర్వస్థితికి తీసుకొస్తామని తెలిపారు.చెరువు, కుంటలో అనుమతులు లేకుండా ఎవరు మట్టితోడిన, తరలించిన, అక్రమణకు పాల్పడిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడుస్తూ పార్లమెంట్ భవనం ప్రారంభం



నవతెలంగాణ-భువనగిరి

ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడుస్తూ ప్రతిపక్షాల అభ్యంతరాన్ని భేఖాతర్ చేస్తూ ప్రధాని నరేంద్రమోడీ పార్లమెంట్ నూతన భవనాన్ని ప్రారంభించడాన్ని నిరసిస్తూ ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా దళిత కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ మాట్లాడారు.నియంతృత్వ నిరంకుశ విధానాలతో, పార్లమెంట్ విధానాలకు వేతిరేకంగా, ప్రోటోకాల్ కు వ్యతిరేకంగా మనువాద బ్రాహ్మణ విధానానికి అనుకూలంగా మోడీ నూతన పార్లమెంట్ ప్రారంభించారన్నారు.దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తుందని హిట్లర్ తుగ్లక్ పాలన గుర్తుకు చేసుకునే విధంగా ప్రధాని మోడీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని విమర్శించారు.భారత పార్లమెంటరీ వ్యవస్థలో కీలకస్థానంలో ఉన్న రాష్ట్రపతి పదవిని కించపరుస్తూ అందులో ముఖ్యంగా ఒక్క గిరిజన మహిళ రాష్ట్రపతిగా ఉన్న సమయంలో ప్రారంభోత్సవానికి పిలవకుండా వారిచేతనే ప్రారంభించకుండా అగౌరవపరచడాన్ని దేశంలోనే ప్రజాస్వామ్య వాదులందరూ ముక్తకంఠంతో ఖండించాలన్నారు.ఈ కార్యక్రమంలో దళిత కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్,టీపీసీసీ డెలిగేట్ మెంబర్ తంగళ్ళపల్లి రవి, కౌన్సిలర్లు పడిగెల రేణుక ప్రదీప్, ఈరపాక నర్సింహ, సుజాత్‌అలీ కౌసర్, డాకూరి ప్రకాష్, చిన్న, యువజన కాంగ్రెస్ నాయకులు పుట్ట గిరీష్, ఎనగండ్లసుధాకర్, సాల్వేరు ఉపేందర్, సల్మాన్, సోమరవీందర్‌రెడ్డి, రవి, అల్లంపల్లి మహేష్, దర్గాయి దేవేందర్ పాల్గొన్నారు.

స్వాగతం పలుకుతున్నట్టు... అంతిమ యాత్ర వాహనాలు



- పట్టించుకోని అధికారులు,ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలకేంద్రానికి ప్రవేశించే ప్రధాన మార్గంలో స్వాగతం పలుకుతున్నట్టుగా వైకుంఠదామం (అంతిమయాత్ర)వాహనాలు దర్శనమిస్తున్నాయని పలువురు గ్రామస్తులు,ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.చౌటుప్పల్-నారాయపురం ప్రధానరహదారిలో ఊరు చివరన ప్రాచీన శివాలయం,కంఠమహేశ్వర ఆలయాలకు మధ్యన రోడు పక్కన చింతచెట్టు కింద ఈ వాహనాలు ప్రతిరోజు ఉంటున్నట్టు ప్రజలు వాపోతున్నారు.ఈ రోడ్డు మీదగా వివిధ గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు,వివిధ గ్రామాల నుండి నారాయణపురం వచ్చే బంధువులు అబ్బా! ఇదేందిరా బాబు చావుకు స్వాగతం పలుకుతున్నట్టుగా ఈ వాహనాలు అంటూ..వీటిని నిలిపేందుకు మరెక్కడా స్థలం లేదన్నట్టు..అని మనస్సులో తిట్టుకుంటూ వెళ్తున్నారని సమీప ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇక్కడి అధికారులకు,ప్రజాప్రతినిధులకు ఏమాత్రం ఇబ్బంది అనిపిస్త లేకుండ వచ్చాఅని ఎవరికి వారే ప్రశ్నించుకుంటున్నారు.

శ్మశానవాటికల వద్ద నిలపాలి

బీఆర్ఎస్ మండల నాయకులు- చిలువేరు అంజయ్య

గ్రామప్రవేశం రోడ్డు వద్ద ఈ వాహనాలు నిలుపడం వలన చూడడానికి ఇబ్బందికరంగానే ఉంది.ఈ రోడ్డు మీదుగా వెళ్ళే వాళ్ళు చాలా మంది గ్రామస్తులను తిట్టుకుంటూ వెళ్తున్నారు. శ్మశానవాటికలవద్దో..చెర్వులోని చెట్లకిందనో పెట్టుకుంటే బాగుంటుంది.వాహనదారులకు అధికారులు,ప్రజాప్రతినిధులు చెప్పాలి. వాహనదారులు సైతం అర్థం చేసుకోవాలి.

ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-రాజపేట



రాజపేట మండలం పారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007-2008 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు.15 ఏండ్ల తర్వాత కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని విద్యార్థులు తెలిపారు.తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలు, పూలమాలతో ప్రత్యేకంగా ఘనంగా సన్మానించారు.అనంతరం పూర్వవిద్యార్థులంతా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించు కున్నారు.వివిధవృత్తులలో ప్రభుత్వ ప్రయివేట్‌ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ గత స్మృతులను నెమరువేసుకుంటూ తాము చదువుకున్న పాఠశాలలో కలియ తిరిగి తమ అనుబంధాలను స్మరించుకున్నారు.తమ విద్య, వైవాహిక, ఉద్యోగ జీవితవిశేషాలు, కుటుంబనేపథ్యాల విషయాల గురించి ఒకరికొకరు చెప్పుకుంటూ, సెల్ఫీలు, ఫొటోలు తీసుకుంటూ ఎంతో ఆనందోత్సాహాలతో గడిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ధర్మ గోవర్ధన్‌రెడ్డి, ఎండీ గౌసమియా, ఇప్ప సంజీవులు, జి.సుదర్శన్, గ్రేస్ పాలిన, చీరమహిపాల్, బాలసిద్ధులు, ప్రసందల, పూర్వ విద్యార్థులు రావులఉపేందర్, బొమ్మగాని నర్సింహులు, రాగుల రమేష్, కడారు భాస్కర్, కృష్ణ, శేఖర్, శిరీష, స్వాతి, స్వేత, కవిత, రజిత తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ప్రజాగర్జనను జయప్రదం చేయండి

భువనగిరి : జూన్ 4వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో లక్ష మందితో జరిగే ప్రజా గర్జనను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ పిలుపునిచ్చారు.ఆదివారం జిల్లాకేంద్రంలోని ఆపార్టీ కార్యాలయం ముందు బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని పెట్రోలు 50, డీజిల్ 40 రూపాయలు, వంట గ్యాస్ సిలిండర్ 500 రూపాయలు సామాన్యులకు అందుబాటులోకి తేవాలన్నారు. రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయాలని అర్హత కలిగిన వారందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలనే డిమాండ్లతో జరుగుతున్న ఈ బహిరంగ సభలో వేలాది మంది పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, సీపీఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తువుల అభిలాష్, పట్టణ సహాయ కార్యదర్శి చింతల మల్లేశం, నాయకులు బద్దంవెంకటరెడ్డి, కడారి మల్లేశం, చింతలపెంటయ్య, ఎండి వాహబ్, చిక్కనర్సయ్య, గుజ్జ సత్యనారాయణ, దండుశాంతమ్మ పాల్గొన్నారు.



నాగిరెడ్డిపల్లిలో ఎమ్మెల్యే ప్రత్యేకపూజలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో శ్రీ మల్లికార్జునస్వామి కల్యాణం,శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కల్యాణంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆదివారం ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గ ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని వేడుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సూబ్బురు బీరుమల్లయ్య, సర్పంచ్ జక్క కవితరాఘవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షకార్యదర్శులు జనగాంపాండు, నీల ఓంప్రకాష్‌గౌడ్, చందుపట్ల బ్యాక్ మాజీ చైర్మెన్ బలుగూరి మధుసూదన్‌రెడ్డి, సర్పంచులు పడాల అనిత వెంకటేష్, చిందమ్ మల్లికార్జున్, జిల్లా నాయకులు, గ్రామపెద్దలు ర్యాకల శ్రీనివాస్, సాబర్కార్ వెంకటేష్, తెలజూరి రాములుయాదవ్, కస్తూరి పాండు పాల్గొన్నారు.



సుక్క శంకరయ్యకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే వేముల

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని సిరిపురం గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుక్క శ్రవణ్ కుమార్ తండ్రి సుక్క శంకరయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన ఫౌండేషన్ చైర్మెన్ వేముల వీరేశం ఆదివారం శంకరయ్య భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కుటుంబసభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.నివాళులర్పించిన వారిలో మండల నాయకులు గోదాసు పృథ్వీరాజ్, అక్రమ్, రామన్నపేట ఎంపీటీసీ రేహన్, రాపోలు రమేష్, వైద్యంసాయి, సాల్వేరు ప్రవీణ్, జవ్వాజి శ్రీకాంత్, పల్లపు రవి ఉన్నారు.



మల్లేశాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ సునీత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ చాతినొప్పితో బాధపడుతూ యశోధ ఆస్పత్రి సికింద్రాబాద్‌లో జాయిన్ అయి చికిత్స పొందుతుండగా ఆదివారం ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పరామర్శించారు.ధైర్యంగా ఉండాలని వారి కుటుంబానికి కోరారు.త్వరలో పూర్తి ఆరోగ్యంతో శ్రీ యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి ఆశీస్సులతో కోలుకోవాలని తెలిపారు.



ఇంటిపన్నులు తగ్గించాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఇంటిపన్నులు అధికంగా వసూలు చేస్తున్నారని,ఆ ఇంటి పన్నులను తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆదివారం ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు, నాయకులు హైదరాబాదులోని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి నివాస గృహంలో ఆయనకు వినతిపత్రం అందజేశారు.కాగా పట్టణకేంద్రంలో నివాసాలున్న ద్విచక్ర వాహనదారులకు పోలీసులు వివిధ కారణాలవల్ల చలాన్లు వేస్తూ ఇబ్బందులు గురి చేస్తున్నారని విన్నవించారు.దీంతో ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.వినతిపత్రం అందజేసిన వారిలో బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి,సింగిల్ విండో చైర్మెన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం,సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్,నాయకులు ఎండి.పాషా,బండారు నర్సింహ, తిరందాసు ధనంజయ్య, వీసం చంద్రారెడ్డి, దండా అరుణ్‌కుమార్, ఉష్కాగుల రమేష్, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి,ఢిల్లీ మాధవరెడ్డి, తూర్పునూరి మల్లేష్‌గౌడ్, నర్సింహాగౌడ్, మల్లేపల్లి సంజీవరెడ్డి,ఉడుగు మల్లేష్‌గౌడ్,ఢిల్లీ శంకర్‌రెడ్డి,అయ్యాడపు ప్రతాపరెడ్డి,తూర్పునూరు వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన దాచారం సర్పంచ్ మృతి

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్



గ్రామపంచాయతీ పరిధిలో హరితహారం కార్యక్రమం ద్వారా మొక్కలు నాటేందుకు శనివారం స్థల సేకరణ పరిశీలించి ఇంటికి వెళుతున్న సమయంలో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాల పాలైన ఆత్మకూర్ ఎస్ మండలం దాచారం గ్రామ సర్పంచ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ మహ్మద్ అలీ (51)హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు మహమ్మద్ అలీ కొంతకాలంగా సూర్యాపేటలో నివాసముంటూ గ్రామపంచాయతీకి రోజు వచ్చి వెళ్తుంటారు.జూన్‌లో ప్రారంభమయ్యే హరితహారం కార్యక్రమానికి మొక్కలు నాటేందుకు గాను కాల్వగట్లు, ప్రభుత్వ భూములు పరిశీలన చేసి ఇంటికి వెళుతుండగా చివెంల మండలం లక్ష్మీనాయక్‌తండా సమీపంలో పెట్రోల్ కోసం తన స్కూటీతో బంకులోకి వెళ్తుండగా సూర్యాపేట నుండి పల్సర్ బైక్ పై వస్తున్న ముగ్గురు యువకులు అతివేగంగా వచ్చి సర్పంచ్ మహమ్మద్ అలీ స్కూటీని ఢీకొట్టారు.ఈ ప్రమాదంలో సర్పంచ్‌తో పాటు పల్సర్ బైక్‌పై ఉన్న బానోత్ తరుణ్ ఆకాష్ ధరావత్ విష్ణులకు గాయాలయ్యాయి. గాయాలైన నలుగుర్ని సూర్యాపేట ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో నలుగుర్ని హైదరాబాద్‌కు తరలించారు.ఉస్మానియాలో చికిత్స పొందుతున్న సర్పంచ్ మహమ్మద్ అలీ ఆదివారం ఉదయం మృతి చెందారు.గాయపడిన యువకులు తరుణ్,ఆకాశ్‌లు హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్ చికిత్స పొందుతుండగా విష్ణు ఎల్బీనగర్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.పల్సర్ బైక్ పై వస్తున్న ముగ్గురు యువకులలో బానోతు తరుణ్,ఆకాశ్ లు మిర్యాలగూడ మండలం బొట్యానాయక్‌తండాకు చెందిన వారు కాగా ధరావత్ విష్ణు పెన్‌పహాడ్ మండలం జగ్గుతండాకు చెందిన వాడు.వీరు ముగ్గురు మిత్రుడి వివాహం కోసం శుభలేఖలు పంచుతూ ఆత్మకూరు ఎస్ మండలం రామోజీతండాలో భానోతు రమేష్ ఇంట్లో శుభకార్యానికి హాజరై అక్కడి బంధువులకు శుభలేఖలు పంపిణీ చేసేందుకు వస్తుండగా మార్గమధ్యలో ఈ ప్రమాదం సంభవించింది.

వివాదరహితుడు మహమ్మద్ అలీ

కమ్యూనిస్టు ఉద్యమాల్లో సుమారు 25 ఏండ్లుగా పనిచేసి చంద్రబాబునాయుడు హయాంలో టీడీపీ 10 ఏండ్లు ఉన్నారు.అనంతరం మహమ్మద్ అలీ ఎనిమిదేండ్ల కింద కాంగ్రెస్‌లో చేరి 2019 గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామంలో అత్యధికఓట్లతో విజయం సాధించారు.సొంత పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీలోనూ మంచి గుర్తింపు ఉన్న మహమ్మద్అలీ మూడేండ్లలోనే నాలుగుసార్లు రోడ్డు ప్రమాదాలకు గురయ్యారు.ఏడాది కింద రోడ్డు ప్రమాదంలో కాలు విరిగిన మహమ్మద్ అలీ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారు.రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు అతిజాగ్రత్తగా ఉండే మహమ్మద్ అలీ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.దాచారం గ్రామపంచాయతీ అభివృద్ధి చేయాలన్న ఆకాంక్షతో తనకున్న విలువైన వ్యవసాయ భూమిని అమ్మి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు.

పలువురి పరామర్శ

కాంగ్రెస్ సీనియర్ నాయకులు,సర్పంచ్ మహమ్మద్ అలీ అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఆపార్టీ జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు చెవిటి వెంకన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొప్పులవేణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.మహమ్మద్అలీ మరణ వార్త తెలుసుకుని వారు ఆస్పత్రికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసినివాళు లర్పించారు.మృతుని కుటుంబానికి సంతాపం తెలిపారు.మృతునికి భార్య, ఒక కూతురు, కుమారుడు ఉన్నారు.

పేదలపక్షాన పోరాడితే పోలీసులదాడులా

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూం ఇల్లు ఇవ్వాలని, వారి పక్షాన పోరాటం చేస్తున్న సీపీఐ(ఎం), వ్యవసాయ కార్మిక సంఘం నాయకులపై పోలీసుల దాడులు చేయడం సరి కాదని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నాగారపు పాండు ఖండించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మోతే మండలం విబలాపురం గ్రామంలో ఈనెల 26న డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో లబ్ధిదారుల ఎంపికలో జరిగిన అవకతవకలను అరికట్టాలని, అర్హులైన పేదలకు డబుల్ బెడ్ ఇండ్లు కేటాయించాలని ఆందోళన చేస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గోపాల్‌ౌ ండ్డిలతో పాటు నాయకులపైన పోలీసులు మూకమ్మడిగా దాడిచేసారని, ఈ దాడిని అన్ని వర్గాల ప్రజలు ఖండించాలన్నారు. బాధ్యులైన పోలీసులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎక్కడైనా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం ఉండరాదన్నారు. సామరస్యంగా ఆందోళన చేస్తున్న నాయకుల పైన దాడి చేయడంహేయమైనచర్య అని తెలిపారు. స్థానిక బీఆర్ఎస్ నాయకుల ప్రోత్సాహం తోనే పోలీసులు దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. నాయకులపై పెట్టిన అక్రమ కేసును ఎత్తు వేయాలని, అర్హులైన పేదల లిస్టు ఫైనల్ చేసి వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు శీలం శ్రీను, పట్టణ పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు జక్కుల వెంకటేశ్వర్లు, చిన్నం వీరమల్లు, శీలం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని శ్రీరస్తు ఫంక్షన్‌హాల్‌లో తమ్మర బండ పాలెం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ 1997 - 98 పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ గత స్మృతులను స్మరించుకుంటూ గురువులను ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ మీకు విద్యాబుద్ధులు నేర్పిన మేము ఎప్పటికీ ఇక్కడే ఉపాధ్యాయులుగా పని చేస్తున్నాము కానీ మా దగ్గర విద్య నేర్చుకున్న విద్యార్థులు డాక్టర్లుగా టీచర్లుగా ఇతర ఉన్నత స్థాయి వ్యక్తులుగా ఎదుగుతారన్నారు. ఎంత ఎత్తు ఎదిగి గురువులను మరువకూడదన్నారు. 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థులు పాల్గొని గత స్మృతులను స్మరించుకుంటూ ఆనంద వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్.సీతా రామయ్య, వై.శ్యామ్ సుందర్, ధనలక్ష్మి, వసంత, బాలేమియా, రామారావు, సంగమేశ్వర, వేనేపల్లి శీను, ఎన్ వెంకటేశ్వర్లు, ఎస్ వెంకటేశ్వర్లు, విద్యార్థులు వేముల సైదులు, రామలింగాచారి తదితరులు పాల్గొన్నారు.

4.5 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-డిండి

4.5 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం డిండి పోలీసులు ఆదివారం సాయంత్రం పట్టుకొన్నట్లు డిండి ఎస్సై తెలిపారు. డిండి మండలం సింగరాజు పల్లి నుండి చారకొండ వెళ్లే దారరిలో సుమారు 4.5 క్వింటాల్ల పిడిఎస్ బియ్యంతో వెళుతున్న టాటా మ్యాజిక్ పాసింజర్ వాహనంను పట్టుకొని డిండి పోలీస్ స్టేషన్‌కు తరలించి. చారకొండ గ్రామానికి చెందిన పాటి వెంకటేష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

డీవీఎం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నల్లగొండ:నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని చర్లపల్లి డీవీఎం పాఠశాలలో 2002-03,2003-04 విద్య సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు 20 సంవత్సరాల తర్వాత ఉపాధ్యాయులతో కలిసి ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చదువుకున్న నాటి తీపి జ్ఞాపకాలు, ఆత్మీయ ఆలింగనాలు వారి కనురెప్పలను తడిపేశాయి. పూర్వ విద్యార్థుల సమ్మేళనం భావోద్వేగాల సమ్మిళితమై ఆత్మీయ ఆహ్లాదానికి వేదికైంది. సమ్మేళనం సందడిగా సాగింది. అనంతరం గురువులను శాలువాలతో మేమేంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆనాటి పరిస్థితులు, విద్యార్థుల చిలిపి చేష్టలు, విద్యార్థులు చేసిన అల్లరి గురు శిష్యుల మర్యాదలు గుర్తు చేస్తూ ఆటపాట కార్యక్రమాలు నిర్వహించి సెల్ఫీ ఫోటోలతో సందడి చేశారు. ఈ కార్యకమంలో అధ్యాపకులు శ్రీధర్, ఎండి. సయ్యద్, రాజబాబు, విజయ్, మల్లేష్, జగదీష్, వెంకటేశ్వర్లు, దైవదానం, పూర్వ విద్యార్థులు కడారి శ్రీను, మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కారు బోల్తా- తప్పిన ప్రమాదం

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

మండలంలోని అద్దంకి -నార్కట్‌పల్లి ప్రధాన రహదారిపై చింతపల్లి కూడలి వద్ద ఆదివారం మధ్యాహ్నం కారు అదుపుతప్పి బోల్తా పడిన సంఘటనలో నలుగురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదు నుంచి గుంటూరు వైపు వెళ్తున్న కారు అదుపుతప్పి బోల్తా పడింది. కాగా కారులోని వారు సురక్షితంగా ఉండడంతో పోలీసులకు ఫిర్యాదు చేయలేదు.

మండలంలోని అద్దంకి -నార్కట్పల్లి ప్రధాన రహదారిపై చింతపల్లి కూడలి వద్ద ఆదివారం మధ్యాహ్నం కారు అదుపుతప్పి బోల్తా పడిన సంఘటనలో నలుగురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదు నుంచి గుంటూరు వైపు వెళ్తున్న కారు అదుపుతప్పి బోల్తా పడింది. కాగా కారులోని వారు సురక్షితంగా ఉండడంతో పోలీసులకు ఫిర్యాదు చేయలేదు.

పల్లె దవాఖానలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చింతపల్లి

పల్లె దవాఖానాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం చింతపల్లి మండలం గడియగౌరరాం గ్రామంలో పల్లె దవాఖానను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ దవాఖానలలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజల వైద్యానికి తెలంగాణ ప్రభుత్వ ఏటా వంద కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. పేదలకు అత్యున్నత వైద్యం నేడు తెలంగాణలో అరోగ్య శ్రీలో ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్, చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యసాగర్‌రావు, స్థానిక సర్పంచ్ ఉజ్జిని లక్ష్మి విద్య సాగర్‌రావు, ఎంపీటీసీ కంబాలపల్లి స్వాతి యాదయ్య, మండల ఉపాధ్యక్షుడు ఉజ్జిని రఘురాంరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆదిరాల కృష్ణయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు జక్కుల వెంకటయ్య, ఈరటి మల్లేష్, హైస్కూల్ చైర్మన్ తంగెళ్ల శ్రీనివాస్, తూల్ల రమేష్, కంబాలపల్లి జంగయ్య, సిమర్ల శ్రీను యాదవ్, ఎంపీడీఓ రాజు తదితరులు పాల్గొన్నారు.

'మిషన్ భగీరథతో ప్రతి ఇంటికి సురక్షిత త్రాగు నీరు'

మిషన్ భగీరథ ద్వార ప్రతి గ్రామానికి సురక్షిత తాగునీటిని అందించనున్నట్లు ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం చింతపల్లి మండలం గడియగౌరరాం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మిషన్ భగీరథ ట్యాంక్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మిషన్ భగిరథ పథకాన్ని చేపట్టిందని, భవిష్యత్తులో తాగు నీటి ఇక్కట్లనేవి లేకుండా ఉండేలా సీఎం కేసీఆర్ ప్రత్యేక చర్యలు తీసుకుంతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి జడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్య సాగర్‌రావు, స్థానిక సర్పంచ్ ఉజ్జిని లక్ష్మి విద్యసాగర్‌రావు, ఎంపీటీసీ కంబాలపల్లి స్వాతి యాదయ్య, మండల ఉపాధ్యక్షుడు ఉజ్జిని రఘురాంరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆదిరాల కృష్ణయ్య, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జక్కుల వెంకటయ్య, హైస్కూల్ చైర్మెన్ తంగెళ్ల శ్రీనివాస్, తూల్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బహుజన వాలంటీర్ ఫోర్స్ మండల కమిటీలు

నవతెలంగాణ-డిండి

డిండి మండలంలో బహుజన వాలంటీర్ ఫోర్స్ (బీవీఎఫ్) 2వ రోజు మండల కమిటీలను ఆదివారం స్థానిక ఎలిమినేటి పెద్దయ్య భవన్‌లో మండల కన్వీనర్, కో-కన్వీనర్లు బీ.భరత్, పీ.బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. డిండి మండలంలో కమిటీలు వేయశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీవీఎఫ్ విధులను, పనితీరును క్లుప్తంగా వివరించారు. అనంతరం రామాంతపురం కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కన్వీనర్‌గా ఎర్ర ప్రవీణ్, కో కన్వీనర్‌గా గ్యార నరేష్, రహమంతపుర్ సెక్టార్ కన్వీనర్గా జంతుక బన్నీలను ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. ఈ సమావేశానికి బీఎస్పీ మండల అధ్యక్షులు ఎలిమినేటి వెంకట్ ద్రావిడ్, పట్టణ అధ్యక్షులు సింగజోగి పాండయ్య సీనియర్ నాయకులు బుషిపాక చంద్రయ్య, నియోజకవర్గ నాయకులు ఎర్ర యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలంలోని బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య కోరారు.ఆదివారం తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో గ్రామ బిజెపి అధ్యక్షులు వేల్పుల బంగారాజు అధ్యక్షతన జరిగిన బీజేపీ కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు.పార్టీ బలోపేతనికి బూత్ అధ్యక్షుల నుంచి మండలఅధ్యక్షులు వరకు అందరూ పార్టీ బలోపేతం కోసం కృషిచేయాలని కోరారు.మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు వాటి వలన కలిగే లాభాల గురించి గ్రామాలలో ఇంటింటికి తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో హనుమంత్‌యాదవ్,వేముల రమేష్, వంగరి అంజయ్య, కుమార్, వెంకటయ్య, శర్వయ్య, గొలుసుల వెంకన్న, రవి, శ్రీనివాస్, మల్లయ్య, నాగరాజు, కన్నెబోయినసోమయ్య, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ జయంతి

కోదాడరూరల్:మండలంలోని అన్ని గ్రామాలలో పట్టణంలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్టీఆర్ నాడు కల్పించిన అవకాశం తోనే తను రాజకీయాల్లోకి వచ్చి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఈ స్థాయికి ఎదిగి ఈ ప్రాంత ప్రజలకు సేవ చేసే భాగ్యం దక్కిందన్నారు. ఎన్టీఆర్ సేవలను కొనియాడారు. అదేవిధంగా పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి తార్టీ ఆధ్వర్యంలో అభిమానులు, కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు. పట్టణ టిడిపి పార్టీ అధ్యక్షులు ఉప్పగండ్ల. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అదేవిధంగా పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి కమ్మ సంఘం సేవా సమితి సభ్యులు పూలమాలలేసి నివాళులర్పించారు.ఎన్టీఆర్ అభిమానులు మధ్య భారీ కేకును కట్ చేసి ఎన్టీఆర్ అమర్ హై అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి నంబూరి సూర్యం, కాకతీయ సేవా సమితి అధ్యక్షులు పెదనాటి వెంకటేశ్వరరావు, రావెళ్ల సీతారామయ్య, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, బత్తినేని హనుమంతరావు, పోటు రంగారావు, జగన్మోహన్ రావు, ముంద్రా రంగారావు,మేకల ప్రతాప్, ముంద్ర గోపి,నారాయణ, నాగార్జున, బెంజిమెన్, ఈదర వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఆశీర్వాదం

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని కోమటికుంట గ్రామంలో రమావత్ మోహన్, అంజలి వివాహ వేడుకలకు పెద్దవూర వైఎస్ఆర్ టీపీ మండల మండల అధ్యక్షులు జాటావత్ రాజశేఖర్ నూతన దంపతులను ఆశీర్వదించారు.

కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను కాపాడాలి

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు మండల కేంద్రంలోని వేలకోట్ల విలువలు చేసే ప్రభుత్వ భూములు కొంత మంది భూస్వామ్లతో పాటు వ్యాపారవేతల గుప్పిట్లో ఉన్న గ్రామపంచాయతీ భూములను ఇంటి స్థలాలుగా మార్చి లక్షలలో అమ్ముకొని జేబులు నింపుకుంటున్న అక్రమార్కులకు అధికారులు అండగా ఉంటున్నారని మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న ఆరోపించారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ పూరి గుడిసె లేక రోడ్డుపై జీవిస్తున్నారన్నారు. మునుగోడు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను వెలికి తీసేందుకు సర్వేలు నిర్వహించి వెలికి తీసిన భూమిని ప్రభుత్వం, ప్రజల ప్రయోజనాల కోసం ఆ భూములను సద్వినియోగం చేసుకునేందుకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వహించకుండా ప్రభుత్వ భూములను కాపాడేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేసి పేద ప్రజలకు ఎక్కడ ప్రభుత్వ భూమి ఉంటే అక్కడ పేద ప్రజలకు పంచేందుకు కృషి చేస్తామన్నారు.